నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 20-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:15 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్ని ప్రమాదం..భయంతో ప్రయాణీకులు పరుగులు

హైదరాబాద్, ఆగష్టు 19:దేశంలో చోటు చేసుకుంటున్న వరుస రైలు ప్రమాదాలు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల జరిగిన ఒడిషా రైలు యాక్సిడెంట్, తెలంగాణలో ఫలక్‌నామ ఎక్స్ ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటనలను పూర్తిగా మరువక ముందే.. తాజాగా మరో రైలు ప్రమాదం చోటు చేసుకుంది.

మహారాష్ట్రలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో శనివారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. మహారాష్ట్రలోని నాగపూర్ సమీపంలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎస్-2 బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రయాణికుల నుండి సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది ట్రైన్‌ను నాగ్‌పూర్ సమీపంలో నిలిపివేశారు. సహాయక బృందాలు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని బోగీలోని మంటలను అదుపు చేశారు. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో తీవ్ర ఆందోళనకు గురైన ప్రయాణికులు.. ట్రైన్ ఆగిన వెంటనే భయంతో పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణలో మూడురోజులు వానలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

హైదరాబాద్, ఆగష్టు 19:రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు భారీ వానలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని చెప్పింది.

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది.

రానున్న రోజుల్లో విపక్షాలకు సినిమా చూపిస్తాం - కెటిఆర్

హైదరాబాద్, ఆగష్టు 19:రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తామని వెల్లడించారు మంత్రి కెటిఆర్ .. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో ఇది 36వ ఫ్లై ఓవరని చెప్పారు. నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. అదేవిధంగా స్టీల్ బ్రిడ్జికి నాయిని నర్సింహా రెడ్డి పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. 2001 నుంచి ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నిలిచారని వెల్లడించారు. దశాబ్దాలుగా కార్మిక నాయకుడిగా, రాష్ట్ర తొలి హోంమంత్రిగా పనిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఇందిరా పార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తమదని వెల్లడించారు. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్ బండ్‌ను కలిపి అద్భుతంగా మారుస్తామన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలనే కలకు పునాది పడిందని చెప్పారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. సమైక్య పాలనలో నగరంలో ఏడాదికి వారం పది రోజులు కర్ఫ్యూలు ఉండేవన్నారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు. పొరపాటు చేస్తే వందేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. కొందరు హైదరాబాద్‌లో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా మళ్లీ కూర్చోబెట్టాలని కెటిఆర్ పిలుపు ఇచ్చారు.

అన్ని వర్గాలకు అండగా తెలంగాణ ప్రభుత్వం : మంత్రి కొప్పుల

హైదరాబాద్, ఆగష్టు 19:తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎలాంటి అల్లర్లు, అలజడి లేకుండా హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జనరంజకంగా పాలనను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎల్బీ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాలను సమభావంతో చూస్తూ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు.

జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలని సీఎం కేసీఆర్ ఆలోచన చేశారు. మైనార్టీల పిల్లలు చదువుకు దూరంగా ఉండే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు 204 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి లక్షకు పైగా విద్యార్థులకు పూర్తి ఉచితంగా విద్యను అందిస్తున్నారని తెలిపారు. మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ఆలోచన చేసి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని, గత ప్రభుత్వాలు 2000 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, మన బీఆర్ఎస్ ప్రభుత్వం 15 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి మహమూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

26న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా చేపడుతున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈనెల 26న చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలనుసారం ఆగస్టు 26న రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఈ కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంఘాలు, సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు. తెలంగాణాకు హరిత హారం, దశాబ్ది సంపద వనాలు, స్వతంత్ర భారత వజ్రోత్సవం సందర్భంగా కోటి మొక్కలు నాటడం, గొర్రెల పంపిణి, బీసీ, మైనారిటీలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, భూ పట్టాల పంపిణి, సామాజిక భద్రతా పింఛనులు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్ధీకరణ, వీఆర్ఓ ల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలోని అని జిల్లాల్లో పెద్ద సైజ్ కల మొక్కలు అందుబాటులో ఉన్నందున ఈ కోటి మొక్కల కార్యక్రమంలో వాటినే నాటాలని స్పష్టం చేశారు. 26 వతేదీ లోగా మొక్కలు నాటేందుకై గుంతలు తవ్వించి సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో తెలంగాణాకు హరితహారం క్రింద నిర్ధారించిన లక్ష్యాన్ని, దశాబ్ది సంపద వనాల క్రింద నిర్ధారిత లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో వివిధ జిల్లాలో 1266 మందికి కారుణ్య నియామకాలను చేపట్టేందుకై సూపర్ న్యూమరరీ పోస్టులను మంజూరు చేసినందున, ఈ నియామకాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతోకాలంగా ప్రజలు కోరుతున్న నోటరీ స్థలాల క్రమబద్ధీకరణకై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన మేరకు జీ.ఓ. 84 ను విడుదల చేయడం జరిగిందని, ఈ పథకానికి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచారించి క్రమబద్ధీకరణ చేయాలనీ ఆదేశించారు. జీ.ఓ 59 క్రింద ఇప్పటికీ నోటీసులు అందుకున్న వారి నుండి రెగ్యులరైజేషన్ కు నిర్ణయించిన మొత్తాన్ని జమ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి. వెంకటేశం, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్ బొజ్జా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఒమర్ జలీల్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 26 నుంచి ఉచిత చేప పిల్లల పంపిణీ : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 19:రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 26 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్ లో పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధర్ సిన్హా, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యాతో ఈ సంవత్సరం చేప పిల్లల పంపిణీ కి సంబంధించి సమీక్ష నిర్వహించారు.

ఈ నెల 26న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చెరువులో చేప పిల్లలను విడుదల చేసి కార్యక్రమాన్ని మంత్రి శ్రీనివాస్ యాదవ్ లాంచనంగా ప్రారంభిస్తారు. అదే రోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల పరిధిలో చేప పిల్లల పంపిణీని ప్రారంభించాలని, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఓఎఅ లు, ఓఎం లు, జిఖ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వాములు అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మత్స్యకారులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనే సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 2017 సంవత్సరంలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. మొట్టమొదటి సారి రాష్ట్రంలోని 3939 నీటి వనరులలో 27.86 కోట్ల చేప పిల్లలను విడుదల చేసినట్లు వివరించారు. ఈ సంవత్సరం 26,357 నీటి వనరులలో 84.13 కోట్ల రూపాయల ఖర్చుతో 85.60 కోట్ల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

అదేవిధంగా మత్స్యకారులకు అదనపు ఆదాయవనరుగా మారాలనే ఉద్దేశంతో రొయ్య పిల్లలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సంవత్సరం 300 నీటి వనరులలో 25.99 కోట్ల రూపాయల ఖర్చుతో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రాష్ట్రంలో 1.98 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రంలో మత్స్యసంపద ఉత్పత్తి 4.24 లక్షల టన్నులకు పెరిగిమత్స్యకారుల ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగుపడి సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లల పంపిణీతో రాష్ట్రంలోని 3.76 లక్షల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంద పేర్కొన్నారు.

ఘనంగా అల్ఫోర్స్ ఎన్నైవన్-23 వేడుకలు-ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

కరీంనగర్, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని స్థానిక రేకుర్తిలోని ప్రైవేట్ వేడుక మందిరంలో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలల వారి ఆధ్వర్యంలో "అల్ఫోర్స్ ఎన్నైవన్-2023" కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ

విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి పెంచాలని, తగిన సమాచారం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తితో పాటు పట్టు ఉండాలని అన్నారు. అందులో పాల్గొనడానికై ధృడ నిశ్చయంతో ఉండాలని, ఉత్తమ ప్రదర్శనకై ప్రణాళికలను రచించాలని సూచించారు. దేశచరిత్ర, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు చాలా గొప్పగా ఇతర రాష్ట్రాలలో, ప్రపంచంలో చాలా ప్రశంసనీయంగా అవలంబిస్తూన్నారని చెప్పారు. విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పాటవ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న కళలను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని, ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయడమే కాకుండా ఘనవిజయాలను సాధించాలని కోరారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉత్తమంగా సమాజంలో ఉండాలని కోరారు. విద్యార్థులంటేనే ఒక సంచలనం, ట్రెండ్ అని అభివర్ణించారు. వారు చేసే కృషి చాలా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఉపాధి అవకాశాలను ఉపయోగించుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. సమయం చాలా విలువైనదని, దానిని సద్వినియోగం చేసుకొని ప్రశంసించబడాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన టువంటి సొగసు చూడతరమా, నా పేరు సీతయ్య, ఊహానపడితే, కొండల్లో కొనల్లో, నేనే నెం.1 తదితర నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ శ్రీరాధిక బ్రహ్మసమాజము
మోరాధిక్కారమ బ్రుంచ- రామ మోహనుని కృపచే
గాధ ప్పుగు శాస్త్రనలా
గుంధ ప్పుగ నేశమునకు గూర్చెను ఖ్యాతిన్!!

(20-8-1828రాజారామమోహన్‌రాయ్ అధ్యక్షతతో బ్రహ్మసమాజం మొదటి సమావేశం జరిగింది...)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. సమైక్య పాలనలో నగరంలో ఏడాదికి వారం పది రోజులు కర్ఫ్యూలు ఉండేవన్నారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు.

పొరపాటు చేస్తే వందేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. కొందరు హైదరాబాద్‌లో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో ఇది 36వ ఫ్లై ఓవరని చెప్పారు. నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. అదేవిధంగా స్టీల్ బ్రిడ్జికి నాయిని నర్సింహా రెడ్డి పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. 2001 నుంచి ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నిలిచారని వెల్లడించారు. దశాబ్దాలుగా కార్మిక నాయకుడిగా, రాష్ట్ర తొలి హోంమంత్రిగా పని చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఇందిరా పార్కును అంతరాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తమదని వెల్లడించారు. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్ బండ్‌ను కలిపి అద్భుతంగా మారు స్తామన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలనే కలకు పునాది పడిందని చెప్పారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా మళ్లీ కూర్చోబెట్టాలన్నారు. రాను న్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తామని వెల్లడించారు.

భోలక్‌పూర్‌లోని ఓ స్క్రాప్ గోడౌన్‌లో పేలుడు: గాయపడ్డ కార్మికుడు

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నగరంలో పేలుడు కలకలం సృష్టించించింది. ముషీరాబాద్ పరిధి భోలక్‌పూర్‌లోని ఓ స్క్రాప్ గోడౌన్‌లో శనివారం పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో గోడౌన్‌లో పని చేస్తున్న ఓ కార్మికుడు గాయపడ్డాడు. అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గోడౌన్‌లోని కెమికల్ బాక్స్‌ను కట్ చేస్తున్న సమయంలో పేలుడు జరిగిందని, ఆ తర్వాత మంటలు వ్యాపించాయని స్థానికులు పేర్కొన్నారు. స్క్రాప్ గోడౌన్ పక్కనే స్కూల్ ఉందని, పేలుడుతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన కార్మికుడిని గౌసుద్దీన్‌గా గుర్తించారు. అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసుల సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వచ్చే నెల 2 నుంచి పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 19: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణికి వచ్చే నెల 2వ తేదీ నుంచి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జీహెచ్ఎంసీ పరిధిలోని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, హరీష్, అమయ్‌కుమార్, జీహెచ్ఎంసీ హౌజింగ్ ఓఎస్డీ సురేష్‌లతో కలిసి మంత్రి తలసాని సమావేశం నిర్వహించారు.

సెప్టెంబరు 2వ తేదీన జీహెచ్ఎంసీ పరిధిలోని 8 ప్రాంతాలలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయడం జరుగుతుందని, అందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో పారదర్శకత ఉండేందుకుగాను ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ర్యాండో మైజేషన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి డ్రా పద్ధతిలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.

మొదటి విడతగా 12వేల మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించనున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చి తన ఉదారత్వాన్ని చాటుకున్నారని మంత్రి తలసాని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, డ్రైనేజీ, వాటర్, విద్యుత్ వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వం నిర్మించి పేదలకు ఉచితంగా అందజేస్తుందని చెప్పారు.

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగష్టు 19:త్వరలో జరిగే ఎన్నికల్లో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మెదక్ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటిస్తారన్నారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు బీఆర్ఎస్ కార్యాలయానికి సైతం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. కొన్ని రాష్ట్రాల అధికారులు, మంత్రులు వచ్చి సమీకృత కలెక్టరేట్‌ను పరిశీలించారని తెలిపారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో సమస్యలు పరిష్కారించుకోవచ్చన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే మెదక్ జిల్లా కల సాకారం..

మెదక్ జిల్లా అనేది ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అని, సీఎం కేసీఆర్ అయ్యాకే మెదక్ జిల్లా కల నెరవేరిందన్నారు. కాంగ్రెస్ ఉంటే కలగానే ఉండేదని, కలలు కనడమే కాదు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది సీఎం కేసీఆరేనన్నారు. మన సంక్షేమ పథకాలు చెప్పినప్పుడు ఇతరులు ఆశ్చర్యపోయారని.. ఇందిరాగాంధీ మాట ఇచ్చి తప్పారని, జిల్లా ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమన్నారు. మెదక్‌కు రైలును ఊహించలేదని, సీఎం కేసీఆర్ నిధులు ఇవ్వడంతోనే రైలు కల నెరవేరిందని చెప్పారు. మెదక్‌కు మెడికల్ కళాశాల వస్తదని కలలో కూడా అనుకోలేదని, మెదక్ పట్టణ రూపురేఖలు మారిపోయానన్నారు. 23న పండుగలాగా విజయవంతం చేయాలన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞత చెప్పాలన్నారు. యావత్ మెదక్ జిల్లా ప్రజలు వచ్చి కృతజ్ఞతలు చెప్పి విజయవంతం చేయాలన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ ఉంటుందని, ఈ సభ సీఎం కేసీఆర్ కృతజ్ఞత సభ 9ఏండ్లలో ఇంత అభివృద్ధి జరగడం కేసీఆర్ విజన్ కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు.

కాంగ్రెస్‌కు లీడర్లు లేరు.. బీజేపీకి క్యాడర్ లేదు

రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి లీడర్లు లేరని, బీజేపీకి క్యాడర్ లేదని.. బీఆర్ఎస్‌కు తిరుగులేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, 24 గంటల కరెంటు అంటే నమ్మలేదని, ఇచ్చి చూపించారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను తిట్టడంలో బిజీగా ఉంటే కేసీఆర్ వడ్లు పండించడంలో బిజీగా ఉన్నారన్నారు. నాలుగు లక్షల ఎకరాల్లో పొడుపట్టాలు ఇచ్చామని, 1.50 లక్షల కుటుంబాలకు పోడు పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు.

మలేరియా లేని ప్రపంచాన్ని నిర్మించలేమా?!

(20 ఆగష్టు "ప్రపంచ దోమల నివారణ దినం" సందర్భంగా)

ఇండియాలో కరోనా అలలు ముగిసిన వేళ, నేడు మలేరియా, డెంగ్యూ లాంటి పలు సీజనల్ వ్యాధులు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. 139 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, ఆరోగ్య సమస్యలు అనేక ఏండ్లుగా వెంటాడుతున్నాయి. జనాభా పెరుగుదలతో పేదరికం అధికమవుతూ ఆరోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. అవిద్య కారణంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లోపించడంతో పలు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వానాకాలంలో తొలకరి జల్లులతో పాటు దోమలు, ఈగలు లాంటి రోగకారక జీవులతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు తీవ్రంగా ప్రబలడం సర్వ సాధారణమని వైద్యాధికారులు వెల్లడిస్తారు. వానాకాలంలో మురికి నీటి నిల్వలతో దోమలు, లార్వాలు పెరగడంతో పాటు దోమ కాటు బారిన పడే జనుల అధికమవుతారు.

రొనాల్డ్ రోస్ పరిశోధనలు:

20 ఆగష్టు 1897న నోబెల్ బహుమతి (1902) గ్రహీత 'సర్ రొనాల్డ్ రోస్' చేసిన ఆవిష్కరణ ప్రకారం ఆడ అనాఫిలిస్ దోమ కాటుతో మలేరియా వ్యాధి సంక్రమిస్తుందనే అతి ప్రధానమైన పరిశోధనా ఫలితాలను వివరించారు. మలేరియా వ్యాధి దోమకాటుతో సోకుతుందనే ప్రధాన ఆవిష్కరణను వివరించిన రోనాల్డ్ రోస్ ప్రకటన చేసిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టున 'ప్రపంచ దోమల నివారణ దినం (వరల్డ్ మస్కిటో ఎరాడికేషన్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. దోమ కాటుతో సంక్రమించే ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా అతి ముఖ్యమైనది. మలేరియా వ్యాధి బారిన పడుతున్న పేద ప్రజలు అధిక శాతం ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ప్రమాదకర మలేరియా వ్యాధి పట్ల అవగాహన పెంచుకుందాం.

దోమ కాటుతో సోకే వ్యాధులు:

దోమ కాటుతో ప్రాణాంతక మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియాసిస్, యెల్లో ఫివర్, జీకా లాంటి వ్యాధులు సోకుతాయి. ఈగలతో సంక్రమించే వ్యాధుల్లో డిసెంట్రీ, డయేరియా, టైఫాయిడ్, కలరా, హెల్మెంథిస్ లాంటివి అంటుకుంటాయి. పూర్తిగా, సమర్థవంతంగా నివారించగల, వైద్యంతో సులభంగా నయం చేయగల మలేరియా రోగంతో ప్రతి ఏటా మిలియన్ల ప్రజలు బాధపడుతున్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 219 మిలియన్ల మలేరియా కేసులు, కనీసం 4 లక్షల మలేరియా కారణ మరణాలు నమోదు అవుతున్నాయి.

మలేరియా వ్యాధి ప్రబలడం:

దోమకాటుతో సంక్రమించే మలేరియా వ్యాధి ఓ ప్రపంచ తీవ్ర ప్రాణాంతక సమస్యగా గుర్తించబడింది. ప్రపంచ మలేరియా కేసుల్లో సబ్-సహారా ఆఫ్రికా దేశాల్లో మలేరియా కారణ మరణాలు (ముఖ్యంగా పిల్లలు, మహిళలు) 90 శాతం వరకు నమోదు అవుతున్నాయి. దోమకాటుతో వ్యాప్తి చెందగల మలేరియా వ్యాప్తికి వర్షాలు, నిలువ నీరు, వాతావరణ ఉష్ణోగ్రత, గాలిలో తేమ, అపరిశుభ్ర పరిసరాలు లాంటి కారణాలను చెప్పవచ్చు. మలేరియా సోకిన వ్యక్తిని కాటు వేసిన దోమలు తిరిగి ఆరోగ్యవంతులను కాటు వేయడంతో మలేరియా వ్యాధి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుంది. ఏకకణజీవి ప్లాస్మోడియం పరాన్నజీవి సోకిన వ్యక్తులకు మలేరియా రోగం వస్తుంది.

మలేరియా వ్యాధి లక్షణాలు:

మలేరియా సోకిన వ్యక్తులకు తలనొప్పి, చలిజ్వరం, కండరాల నొప్పి, శరీర నోప్పులు, సోమరితనం, నిస్సత్తువ లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. గర్భిణి స్త్రీలకు, గర్భంలోని శిశువు ఎదుగుదలకు మలేరియా అతి ప్రమాదకరమని తెలుసుకోవాలి. ఐదురకాల మలేరియా పరాన్నజీవుల్లో ప్లాస్మోడియం ఫాల్సిఫరమ్ పరాన్నజీవితో సంక్రమించే మలేరియా అత్యంత ప్రమాదకరమైనది. రోగి నుండి మరో ఆరోగ్యవంతుడికి నేరుగా మలేరియా సోకదు, కాని దోమకాటుతో మాత్రమే రోగం సోకుతుంది. సకాలంలో చికిత్స అందని యెడల వ్యాధి తీవ్రమై రక్తహీనత, జాండిస్, మెంటల్ కన్ఫ్యూజన్, కిడ్నీ ఫెయిల్యూర్, కోమాతో పాటు చివరకు మరణం కూడా కలగవచ్చు. రక్తంలో చేరిన పరాన్నజీవి కాలేయం, ఎర్ర రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. మలేరియా సోకిన వ్యక్తికి సరైన వైద్యం సకాలంలో అందనియెడల ప్రాణం పోవడం ఖాయమని తెలుసుకోవాలి. మలేరియా పరాన్నజీవి శరీరంలోకి ప్రవేశించిన 7-18 రోజుల్లో రోగలక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో చికిత్స లభించని కేసుల్లో దీర్ఘకాలిక రోగాలు కలుగవచ్చని కూడా గమనించారు.

మలేరియా వ్యాధి నిర్ధారణ:

మలేరియా నిర్ధారణ పరీక్షగా రక్తంలో మలేరియా పరాన్నజీవి ఉనికిని తెలుసుకొనే 'మలేరియా రాపిడ్ డయగ్నాస్టిక్ టెస్ట్' నిర్వహిస్తారు. మలేరియా వ్యాధి నిర్ధారణ అయిన తరువాత నయం చేయడానికి సమర్థవంతమైన ఆంటీ-మలేరియా ఔషధాలు ఇవ్వబడతాయి. విచక్షణ మరిచి మలేరియా ఔషధాలను వాడితే దుష్ప్రభావాలు అతి తీవ్రంగా ఉంటుంది. 2018లో మలేరియాకు ఆర్‌టియస్,యస్ టీకాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ టీకాలను మలేరియా అధికంగా వ్యాపిస్తున్న ప్రాంతాల్లో శిశువులకు, పిల్లలకు అందిస్తారు.

మలేరియా నివారణ మార్గాలు:

మలేరియా కారణ దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిలువ లేకుండా చూడడం, శరీర అవయవాలను పూర్తిగా కప్పుకునేలా దుస్తువులు ధరించడం, దోమ తెరలు వాడడం, దోమలను తరిమే ఆధునిక/సహజ మస్కిటో రిపెలెంట్స్ వాడడం, రోగ లక్షణాలను గమనించడం, సత్వరమే చికిత్స చేయించుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం లాంటి చర్యలు చేపట్టాలి. పలు వ్యాధుల నివారణకు కారణాలుగా సురక్షిత నీరు వాడడం, పరిసరాల/వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, అంటువ్యాధుల అవగాహనతో జాగ్రత్తగా ఉండడం లాంటి చర్యలు తీసుకోవాలి. దోమలు, లార్వాలను నివారించడం, దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త పడడం, సకాలంలో చికిత్స తీసుకోవడం లాంటి చర్యలతో మలేరియా వ్యాధిగ్రస్తులో కనిపించని (జీరో మలేరియా) ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఫ్యాన్‌కి 14 శాతం ఓట్లు కూడా రావన్న చంద్రబాబు

అమలాపురం, ఆగష్టు 19: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవి దొంగ సర్వేలు అంటూ విరుచుకుపడ్డారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన మహిళా ప్రగతి కోసం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీవి దొంగ సర్వేలు.. వచ్చే ఎన్నికలలో వైసీపీ గెలుపు కలగా జోస్యం చెప్పారు. వైసీపీకి 14 శాతం ఓట్లు కూడా రావన్న ఆయన మహిళలు మోసకారి జగన్‌ను సాగనంపండి అంటూ పిలుపునిచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రి అని, సూపర్ సిక్స్ లో భాగంగా మహాశక్తికి మొదటిగా ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.

ఆంధ్రప్రదేశ్ లో జిల్లాకు ఒకటి, కొన్ని జిల్లాలకు ఒకటి కంటే ఎక్కువ మెడికల్ కాలేజీలను తీసుకొచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మెడిసిన్ తో పాటు పారా మెడికల్ విద్యార్థులకు భవిష్యత్తులో డిమాండ్ పెరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.ఆర్థిక సంస్కరణలు వచ్చాక పోటీతత్వం పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు పెడితే తనను ఎగతాళి చేశారని చంద్రబాబు గుర్తుచేశారు. అయితే, అందులో చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం విదేశాలలో స్థిరపడ్డారని చెప్పారు. ప్రపంచాన్ని జయించే శక్తి మన దేశ యువతలోనే ఉందని చంద్రబాబు తెలిపారు.

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు చంద్రబాబు.. 1996 తుపాను సమయంలో కోనసీమ ప్రాంతం విచ్ఛిన్నమయితే.. నా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాజమహేంద్రవరం కేంద్రంగా సెక్రటేరియట్ ఏర్పాటు చేసి సమస్యలను పూర్తిగా పరిష్కరించామని గుర్తుచేసుకున్నారు. మా తల్లి పడిన కట్టెల పొయ్యి కష్టాన్ని చూసి తట్టుకోలేక ఆడ బిడ్డలను ఆదుకునే విధంగా దీపం పథకాన్ని ప్రారంభించానన్న ఆయన ప్రస్తుతం జగన్ పాలనలో వైకుంఠపాళీ మాదిరిగా మారింది ప్రస్తుత పరిస్థితి.. తాను అభివృద్ధి చేస్తే.. వాటిని వీళ్ళు నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ఆక్వా రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్ పై పెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలు ఓపిక పట్టండి ఆక్వా రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటించారు టీడీపీ అధినేత చంద్రబాబు.

ప్రభుత్వం కానీ, ఏ రంగంలోనైనా కానీ మనం ప్లాన్ చేసి, ఎగ్జిక్యూట్ చేసిన పనులను అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లే నాయకత్వం కావాలని చంద్రబాబు చెప్పారు. దురదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు అదే కొరవడిందని అన్నారు. సమాజంలో పది శాతం ఉన్న వారికి మేలు చేయడం కాకుండా నిరుపేదలకు మూడు పూటలా తిండి లభించేలా, సామాన్యులు ఆర్థికంగా పైకి ఎదిగేలా చేయడమే లక్ష్యంగా తాను పాలసీలు సిద్ధం చేశానని చంద్రబాబు తెలిపారు. అది సాధ్యమేనని, తమ ప్రభుత్వం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. తెలివి ఉన్నవారు, అవకాశం ఉన్నవారు ముందుకు వెళ్లడమే కాకుండా అవకాశాలు లేని వారిని వారి వెంట తీసుకెళ్లాలని అన్నారు. పేదవారిని ధనవంతులుగా చేయడమే నిజమైన సంతృప్తి అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.

23 నుంచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టీటీడీపీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఈ నెల 23 నుంచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టీటీడీపీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టనున్నట్లు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే బస్సు యాత్రలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొంటారని వెల్లడించారు. 24 అసెంబ్లీ, 4 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో బస్సు యాత్రకు రూట్ మ్యాప్ సిద్ధమైందని పేర్కొన్నారు. బస్సు యాత్ర జూబ్లీ హిల్స్ పెద్దమ్మ గుడి నుంచి ప్రారంభం కాబోతుందని వివరించారు. చంద్రబాబు బస్సు యాత్రపై రేపు డేట్ ఫిక్స్ చేస్తారని తెలిపారు. హైదరాబాద్ నగరం అభివృద్ధికి కారణం చంద్రబాబేనని గుర్తుచేశారు. గ్రేటర్‌లో జరిగే టీడీపీ బస్సు యాత్రను విజయవంతం చేస్తామని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

గిరిజనులను వర్గీకరణ చేస్తే సహించేది లేదు- రమేష్ నాయక్

జనగామ, ఆగస్టు 19: గిరిజనులను వర్గీకరణ చేస్తే సహించేది లేదని సేవాలాల్ సేన అధ్యక్షులు రమేష్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గిరిజనులను వర్గీకరిస్తామని అనడం గిరిజనులను అవమానపరిచినట్టేనని అందుకు నిరసనగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో స్థానిక పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులను కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేస్తే సహించేది లేదని, అవసరమైతే గాంధీ భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. గిరిజనులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను విరమించుకొని గిరిజనులకు క్షమాపణ చెప్పాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ నేత నాగం జనార్ధన్ రెడ్డి విమర్శల వర్షం

హైదరాబాద్ ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి) విమర్శలు గుప్పించారు."నేను కాంగ్రెస్ పార్టీతోనే ఉంటా. ఎవరూ లేనప్పుడు ఐదేళ్ళుగా నాగం కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నా. జూపల్లి, దామోదర్ రెడ్డి ఇప్పుడొచ్చి టికెట్ నాదేనంటున్నారు. దామోదర్ రెడ్డి ఇంకా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరలేదు. ఎన్నికల్లో గెలిచాక బీఆర్ఎస్‌లోకి వెళ్ళరని గ్యారంటీ ఏంటి?. రాష్ట్ర రాజకీయాల్లో నేను సీనియర్. కానీ కాంగ్రెస్ పార్టీలో సీనియర్‌ని కాదు. అందరూ టికెట్ కోసం దరఖాస్తు పెడిదే.. నేనుకు కూడా దరఖాస్తు చేస్తా." అని కాంగ్రెస్ నేత నాగం జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు."కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 48వేల కోట్ల కుంభకోణం జరిగింది. తనకు, గాంధీ భవన్‌కు దూరం పెరగలేదు. అవినీతిపై సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్, కేటీఆర్‌లదే బాధ్యత. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై తాడో పేడో పేల్చుకోవాలని కాంగ్రెస్ ఎంపీలకు సూచన. కర్ణాటకలో 40 శాతం అవినీతి సరే.. తెలంగాణలో 70శాతం కమిషన్‌పై మా పార్టీ కాంగ్రెస్ పోరాటం చేయాలి.రాజకీయ నాయకులు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకుని మౌనంగా ఉంటున్నారు. తెలంగాణకు ముఖ్యమంత్రి కేసీఆర్ చీడ పురుగుగా మారారు." అని నాగం జనార్ధనరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు."మెగా కృష్ణారెడ్డి తెలంగాణకు క్యాన్సర్ కంటే ప్రమాదికారిగా మారారు. గాలి జనార్ధనరెడ్డి మాదిరి.. మెగా కృష్ణారెడ్డిని సైతం విడిచిపెట్టను. కాళేశ్వరం డబ్బుతో మెగా కృష్ణారెడ్డి మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారు. "కృష్ణా నదీ జలాల అంశంలో తెలంగాణ ప్రమా దంలో పడటానికి సీఎం కేసీఆర్ కారణం. తెలంగాణ నిధుల లూటీని ఆపే బాధ్యత ముఖ్యమంత్రికి లేదా?. ఇంటికో ఉద్యోగం ఇవ్వకుంటే తల నరుక్కుంటానన్న కేసీఆర్ ఎన్నిసార్లు నరుకున్నాడు?. 2004లో సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేసిన కృష్ణారెడ్డి.. దేశంలోనే పెద్ద కాంట్రాక్టర్‌గా ఎలా ఎదిగారు." అని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధనరెడ్డి ప్రశ్నించారు.

ఒక్క సభ్యుడు కూడా లేని కమ్యూనిస్ట్ పార్టీలు బీజేపీని గద్దె ఎలా దింపుతారు

-భవిష్యత్‌లో కమ్యూనిస్ట్ పార్టీలు కనుమరుగైపోతాయి

-కమ్యూనిస్ట్ కార్యకర్తలు బయటకు వచ్చి బీజేపీ పార్టీలో చేరండి కిషన్ రెడ్డి పిలుపు

ఖమ్మం ఆగష్టు 19(ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కల్వకుంట్ల కుటుంబం ప్రధాని నరేంద్ర మోడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. నేడు ప్రపంచమంతా కూడా భారతదేశం వైపు చూస్తున్నారు. మన ప్రధాన ఎజెండా దేశం. కమ్యూనిస్టులు కేసీఆర్‌ను ప్రసన్నం చేసుకునేందుకు తిరుగుతున్నారు. పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేని కమ్యూనిస్ట్ పార్టీలు బీజేపీని గద్దె ఎలా దింపుతారు. భవిష్యత్‌లో కమ్యూనిస్ట్ పార్టీలు కనుమరుగైపోతాయి. కమ్యూనిస్ట్ కార్యకర్తలు బయటకు వచ్చి బీజేపీ పార్టీలో చేరండి. మనకు పెద్ద పెద్ద నాయకులు అవసరం లేదు. గ్రామాల నుంచి పట్టణాల వరకు కార్యకర్తలు ఉన్నారు. వచ్చే 90 రోజుల్లో ఖమ్మంలో చాలా మార్పు వస్తుంది. చాలా మంది బీజేపీ పార్టీలో చేరేందుకు చర్చలు జరుపుతున్నారు. అమిత్ షా బహిరంగ సభ ఈ నెల 27న ఏర్పాటు చేస్తున్నాం. అమిత్ షా ఖమ్మం వస్తుండటంతో మిగతా రాజకీయ పార్టీల్లో చర్చ జరుగుతుంది. ఎవరెన్ని కూటములు కట్టినా పూర్తి మెజార్టీతో నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాని అవుతారు. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నేలమట్టం అయింది." అని కిషన్ రెడ్డి అన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఆపాలంటే .. చైనా తో పుతిన్ దోస్తీని కట్ చేయాలి

న్యూ డిల్లీ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్స్ న్యూ స్)అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో భారత్‌కు చెందిన వివేక్ రామస్వామి రిపబ్లికన్ పార్టీ తరపున పోటీపడేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థిత్వం కోసం ఆయన ప్రచారం కూడా మొదలుపెట్టారు. ఈ క్రమంలో మీడియా ఇంటర్వ్యూలు, చర్చా వేదికలపై వివిధ అంశాల గురించి తన ఆలోచనలను పంచుకుంటున్నారు. తాజాగా ప్రముఖ వార్తా సంస్థ సీఎన్ఎన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివేక్ రామస్వామి రష్యా- ఉక్రెయిన్ యుద్ధం పై మాట్లాడారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఆపాలంటే ముందు చైనా తో పుతిన్ దోస్తీని కట్ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా-చైనా సైనిక కూటమితో అమెరికాకు ఎప్పటికైనా ముప్పు పొంచి ఉందన్నారు. 'రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలంటే ఒకటే మార్గం. ముందు చైనాతో పుతిన్ దోస్తీని కట్ చేయడమే. ఆ పని నేను చేయగలను. నేను అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మాస్కోలో పర్యటిస్తా. చైనాతో దోస్తీని వదులుకున్నలా పుతిన్‌కు ఒప్పిస్తా. నా విదేశీ విధానాల్లో ఇదే ప్రథమమైనది. అయితే, ఈ మొత్తం ప్రాసెస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఓడించే లక్ష్యంతో కాకుండా అమెరికాను గెలిపించే లక్ష్యంతో ముందుకెళ్తా. రష్యాను ఆ పెందుకు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు బైడెన్ అనుసరిస్తున్న విధానం సరిగా లేదు. ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా ఎంత సాయం చేసినా నిరుపయోగమే. దీనివల్ల పుతిన్ చైనాకు మరింత దగ్గరవుతాడు' అని వివేక్ రామస్వామి తెలిపారు.

బాడ్మింటన్ హబ్‌గా తెలంగాణా

యువ క్రీడా ప్రతిభకు తెలంగాణ రాష్ట్రం ప్రోత్సాహం

-విద్యాసంస్థలు క్రీడల్ని ప్రోత్సహించడం అభినందనీయం

- శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచంలోనే బ్యాడ్మింటన్ క్రీడకు తెలంగాణ హబ్‌గా మారిందని, అనేకమంది యువ క్రీడాకారులు సాధిస్తున్న విజయాలు, చూపిస్తున్న ఆసక్తి ఈ విషయాన్ని స్పష్టం చేస్తుందని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఈరోజు తన కార్యాలయంలో 'ఆల్ ఇంగ్లాండ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2023'లో విజయాలు సాధించిన ఢల్లీ? పబ్లిక్ స్కూల్‌కు చెందిన హైదరాబాద్ క్రీడాకారులు రక్షా కందస్వామి, స్థితప్రజ్ఞ, అభిషేక్ కనపాలలను ఆయన తన చాంబర్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న రక్ష కందస్వామి, అభిషేక్, స్థితప్రజ్ఞలకు మంచి భవిష్యత్తు ఉందని ఖచ్చితంగా భవిష్యత్తులో ఒలంపిక్స్ మెడల్స్ సాధించే అవకాశం ఈ క్రీడాకారులకు ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఉన్న అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాల ద్వారా ఔత్సాహిక క్రీడాకారులకు ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి క్రీడా ప్రోత్సాహక విధానాల వల్ల యువ క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తి చూపించడం, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. క్రీడల ప్రోత్సాహానికి ఢల్లీ? పబ్లిక్ స్కూల్ ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని, క్రీడా కార్యక్రమాలకు చేయూతనం ఓదిస్తున్న ఛైర్మన్ కొమురయ్య సీఈవో యశ్వీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంకె బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ వికాస్ హర్ష, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఢల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడా సలహాదారు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి ప్రవీణ్ కుమార్‌కు ఘన సన్మానం

మేడ్చల్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం అధ్యక్షులు చెరుకు రమేష్ ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ బి ప్రవీణ్ కుమార్ ను సంస్థ తరపున మర్యాదపూర్వకముగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర నాయకులు ముత్తు గీతాంజలి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రౌత్ అశోక్, జిల్లా ఉమెన్ ఉపాధ్యక్షురాలు పెరుమండ్ల హరి రాణి, కాప్రా మండల అధ్యక్షుడు పెరుమండ్ల కిషన్,ఏం వెంకట్ నారాయణ, ఎన్ రామారావు ,ఎన్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

"ఆరోగ్యం పరమం భాగ్యం, స్వాస్థ్యం సర్వార్థ సాధనం" - ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 19:భారతదేశం లోని 1.4 బిలియన్ ప్రజల తరుపున మీకు భారతదేశం లోకి మరియు నా యొక్క స్వరాష్ట్రం అయిన గుజరాత్ లోకి ఎంతో ఆప్యాయం గా నేను ఆహ్వానిస్తున్నాను. నాతో పాటు గా మీకు స్వాగతం పలుకుతున్న వారిలో 2.4 మిలియన్ మంది డాక్టర్ లు, 3.5 మిలియన్ మంది నర్సు లు, 1.3 మిలియన్ మంది పారామెడిక్స్, 1.6 మిలియన్ మంది ఫార్మాసిస్టు లు మరియు భారతదేశం లో ఆరోగ్య సంరక్షణ రంగం లో పాలుపంచుకొంటున్న మిలియన్ ల కొద్దీ ఇతరులు కూడా ఉన్నారు.

గాంధీ గారు ఆరోగ్యాన్ని ఎంతటి ముఖ్యమైన అంశం గా భావించారు అంటే ఆయన ఈ విషయం గురించి "ఆరోగ్యాని కి తాళం చెవి" శీర్షిక తో ఒక పుస్తకాన్ని వ్రాశారు. ఆరోగ్యం గా ఉండడం అంటే ఒక వ్యక్తి తన మనస్సు ను మరియు శరీరాన్ని సమతౌల్యమైంది గాను, సద్భావన తో కూడుకొన్నది గాను అట్టిపెట్టుకోవడమే అని ఆయన అన్నారు. నిజాని కి ఆరోగ్యం అనేది జీవనాని కి ఒక పునాది వంటిది అని చెప్పాలి. భారతదేశం లో మాకు సంస్కృత భాష లో ఒక సూక్తి ఉంది: అదే..

మనం తీసుకొనే నిర్ణయాల లో కేంద్ర స్థానం లో ఆరోగ్యం ఉండాలి అనేటటువంటి అంశాన్ని కోవిడ్-19 మహమ్మారి మనకు గుర్తుకు తెచ్చింది. అది మందుల విషయం లో అయినా, టీకామందు అందజేత విషయంలో అయినా లేదా మా ప్రజల ను స్వదేశాని కి రప్పించడం లో అయినా.. అంతర్జాతీయ సహకారం యొక్క విలువ ను కూడా మనకు చాటిచెప్పింది. వేక్సీన్ మైత్రి కార్యక్రమం లో భాగం గా భారతదేశం వంద కు పైగా దేశాల కు 300 మిలియన్ వేక్సీన్ డోజుల ను అందించింది, ఈ వంద దేశాల లో గ్లోబల్ సౌథ్ దేశాలు అనేకం కూడా కలిసి ఉన్నాయి. ఈ కాలం లో ఆటుపోటుల కు తట్టుకొని నిలబడడం అనేది అతి పెద్ద పాఠాల లో ఒకటి గా తెర మీద కు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ లు సైతం ఆటుపోటుల ను తట్టుకొని నిలబడగలిగేవిగా రూపుదిదుకోవలసి ఉంది. మనం తదుపరి ఆరోగ్య రంగ అత్యవసర స్థితి కి ప్రతిస్పందించేటట్లు గాను, సన్నద్ధం గాను మరియు నివారణ ప్రధానం గాను మారి తీరాలి. ప్రస్తుత పరస్పర సంధాన యుక్త ప్రపంచం లో ఇది విశేషించి కీలకం అయినటువంటిది గా ఉంది. మహమ్మారి కాలం లో మనం గమనించిన విధం గా, ఆరోగ్యకరమైన అంశాలు ప్రపంచం లో ఏ మూలనైనా తల ఎత్తాయా అంటే గనక అవి అతి కొద్ది కాలం లో ప్రపంచం లోని ఇతర ప్రాంతాల ను ప్రభావితం చేయగలుగుతాయన్నమాట.

భారతదేశం లో మేం, ఒక సంపూర్ణమైనటువంటి మరియు అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటి విధానాన్ని అనుసరిస్తున్నాం. మేం ఆరోగ్య రంగం లో మౌలిక సదుపాయాల ను విస్తరిస్తున్నాం, సాంప్రదాయిక వైద్య వ్యవస్థల ను వ్యాప్తి లోకి తీసుకు వస్తున్నాం, మరి అలాగే అందరికి తక్కువ ఖర్చు తో ఆరోగ్య సంరక్షణ ను సమకూర్చుతున్నాం. యోగ అంతర్జాతీయ దినాన్ని ప్రపంచం అంతటా ఒక పండుగ వలే జరుపుకోవడం అనేది సమగ్ర ఆరోగ్య సంబంధి సార్వజనీన అభిలాష ను సూచిస్తున్నది. ఈ సంవత్సరాన్ని, అంటే 2023 ను చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం గా పాటించుకోవడం జరుగుతున్నది. మిలిట్స్ లేదా భారతదేశం లో శ్రీ అన్న గా ప్రచారం లో ఉన్న చిరుధాన్యాల వల్ల అనేకమైన ఆరోగ్య సంబంధి లాభాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యం మరియు వెల్ నెస్ లు ఆటు పోటుల ను తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యాన్ని అందరిలోను వృద్ధి చెందింప చేసుకోవడం లో తోడ్పడతాయి అని మేం నమ్ముతున్నాం. గుజరాత్ లోని జామ్ నగర్ లో డబ్ల్యుహెచ్ఒ గ్లోబల్ సెంటర్ ఫార్ ట్రెడిశనల్ మెడిసిన్ ను ఏర్పాటు చేయడం ఈ దిశ లో వేసినటువంటి ఒక ముఖ్యమైన అడుగు గా ఉంది. అంతే కాకుండా జి-20 ఆరోగ్య మంత్రుల సమావేశం తో పాటుగా డబ్ల్యుహెచ్ఒ గ్లోబల్ సమిట్ ఆన్ ట్రెడిశనల్ మెడిసిన్ ను నిర్వహించు కోవడమంటే తత్సంబంధి సామర్థ్యాన్ని వినియోగించుకోవడం కోసం ప్రయాన ల ను ముమ్మరం చేయడం వంటిదే అని చెప్పాలి. సాంప్రదాయిక మందుల కు సంబంధించి ఒక ప్రపంచ భండారాన్ని ఏర్పాటు చేసేందుకు మనం అంతా కలసి యత్నించాలి.

ఆరోగ్యం మరియు పర్యావరణం.. ఈ రెండు పరస్పరం ఒకదాని తో మరొకటి పెనవేసుకొన్నవే. స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన త్రాగునీరు, చాలినంత పోషణ విజ్ఞానం మరియు సమతావాది గాను మరియు అన్ని భద్రమైన ఆశ్రయం అనేవి ఆరోగ్యాని కి దోహదం చేసే ప్రధాన కారకాలు గా ఉన్నాయి. క్లయిమేట్ ఎండ్ హెల్త్ ఇనిశియేటివ్ ను ప్రారంభించే దిశ గా చర్యల ను తీసుకొన్నందుకు గాను మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. ఏంటి-మైక్రోబియల్ రిజిస్టన్స్ (ఎఎమ్ఆర్) తాలూకు బెదరింపు ను నిలువరించడం కోసం చేపట్టిన చర్యలు కూడా ప్రశంసనీయమైనటువంటివే. ఎఎమ్ఆర్ అనేది ప్రపంచ సార్వజనిక ఆరోగ్యాని కి మరియు ఔషధ నిర్మాణపరమైన పురోగామి చర్యలన్నిటికి ఇంతవరకు ఎదురైనటువంటి ఒక తీవ్ర ముప్పు గా ఉంది. "వన్ హెల్త్" ను ప్రాధాన్య అంశం గా జి-20 హెల్త్ వర్కింగ్ గ్రూపు స్వీకరించినందుకు కూడాను నేను సంతోషిస్తున్నాను. మనుషుల కు, పశువుల కు, మొక్కల కు మరియు పర్యావరణాని కి, అంటే యావత్తు జీవావరణ వ్యవస్థ కు మంచి ఆరోగ్యం ప్రాప్తించాలనేదే మా "వన్ అర్థ్, వన్ హెల్త్" యొక్క దృష్టి కోణం గా ఉంది. ఈ ఏకీకృత దృష్టికోణం ఏ ఒక్కరి ని వెనుకపట్టు న వదలి వేయరాదు అంటూ గాంధీ గారు ఇచ్చినటువంటి సందేశాన్ని తన లో ఇముడ్చుకొని ఉంది.

ఆరోగ్య రంగం లో అమలు పరచేటటువంటి కార్యక్రమాలు సఫలం కావడం లో సర్వ జన భాగస్వామ్యం ఒక కీలకమైన అంశం గా ఉంటుంది. మేం ఆచరించినటువంటి కుష్ఠువ్యాధి నిర్మూలన సంబంధి ప్రచార ఉద్యమం సఫలం కావడంలో తోడ్పడిన ప్రధానమైన కారణాల లో సర్వజన భాగస్వామ్యం ఒక కారణం గా ఉండింది. క్షయ వ్యాధి నిర్మూలన విషయం లో మేం అమలు పరుస్తున్న మహత్వాకాంక్ష యుక్త కార్యక్రమం సైతం సర్వజన భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నది 'ని-క్షయ మిత్ర' లేదా "టిబి నిర్మూలన కు నడుం బిగించిన స్నేహితులు'' గా ముందుకు రావలసింది గా దేశ ప్రజల కు మేం పిలుపును ఇచ్చాం. ఈ కార్యక్రమం లో భాగం గా సుమారు గా ఒక మిలియన్ మంది రోగుల ను పౌరులు దత్తత తీసుకొన్నారు. ఇక టిబి నిర్మూలన కోసం ప్రపంచవ్యాప్త లక్ష్యం గా నిర్దేశించుకొన్న 2030 వ సంవత్సరాని కంటే ఎంతో ముందుగా ఆ పని ని పూర్తి చేసే దారి లో మేం ముందుకు సాగిపోతున్నాం.

మా యొక్క ప్రయాసల ను సమతావాది గాను మరియు అన్ని వర్గాల ను కలుపుకొనిపోయేటటువంటివి గాను మలచడం లో ఉపయోగపడేటటువంటి సాధనాలు గా డిజిటల్ సాల్యూశన్స్ మరియు నూతన ఆవిష్కరణ లు ఉన్నాయి. సుదూర ప్రాంతాల కు చెందిన రోగులు నాణ్యమైన సంరక్షణ ను టెలి-మెడిసిన్ ద్వారా అందుకో గలుగుతారు. భారతదేశం లో ఓ జాతీయ వేదిక అయినటువంటి ఇ-సంజీవని (వ-ూజీనితీవవలజీనితి) ఇంతవరకు 140 మిలియన్ టెలి-హెల్త్ కన్సల్టేశన్ లకు మార్గాన్ని సుగమం చేసింది. భారతదేశం రూపుదిద్దినటువంటి కోవిన్ (అూచిఎఐ) ప్లాట్ ఫార్మ్ మానవ చరిత్ర లోనే అతి పెద్దది అయినటువంటి టీకాకరణ కార్యక్రమాని కి విజయవంతమైన రీతి లో తోడ్పడింది. ఆ ప్లాట్ ఫార్మ్ 2.4 బిలియన్ పైచిలుకు వేక్సీన్ డోజుల ను అందించడం లో ఉపయోగపడింది, అంతేకాకుండా, దాని ద్వారా ప్రపంచం లో గుర్తింపున కు అర్హమైన టీకాకరణ ధ్రువపత్రాలు వాస్తవ కాల ప్రాతిపదిక న అందుబాటు లోకి వచ్చాయి. గ్లోబల్ ఇనిశియేటివ్ ఆన్ డిజిటల్ హెల్త్ వివిధ డిజిటల్ హెల్త్ కార్యక్రమాల ను ఒకే వేదిక మీదకు తీసుకొని రాగలుగుతుంది. రండి, సర్వజన హితం కోసం మనం ఎటువంటి దాపరికాని కి తావు ఉండని విధం గా నూతన ఆవిష్కరణల ను తీసుకు వద్దాం. నిధుల ను సమకూర్చడం లో అవకతవకల ను మనం నివారించు దాం, రండి. సమతావాది సాంకేతిక విజ్ఞానానికి బాటను పరచుదాం రండి. ఆరోగ్య సంరక్షణ సంబంధి సేవల అందజేత లో అంతరాయాన్ని గ్లోబల్ సౌథ్ దేశాలు తొలగించేందుకు వీలు ను ఈ కార్యక్రమం కల్పిస్తుంది. అది సార్వజనిక ఆరోగ్య సేవ ల అందజేత ను సాకారం చేయాలన్న మన గమ్యం దిశ లో మనం మరొక అడుగు ను వేసేటట్టు చేస్తుంది.

మానవాళి కి సంబంధించిన ప్రాచీన భారతదేశం యొక్క ఆకాంక్ష ను చెప్పి, నా ప్రసంగాన్ని ముగిస్తాను. అది ఏమిటి అంటే 'సర్వే భవన్తు సుఖిన: సర్వే సన్తు నిరామయ: ' అనేదే. ఈ మాటల కు.. అందరు సంతోషం గా ఉందురు గాక. అందరు జబ్బుల బారి న పడకుండా ఉందురు గాక.. అని భావం. మీ చర్చోపచర్చల లో మీరు సఫలం అవ్వాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 17 గంటల సమయం

తిరుపతి, ఆగష్టు 19:తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 17 కంపార్ట్‌మెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో సర్వదర్శనం కలుగుతుం దని టీటీడీ అధికారులు వివరించారు.

ఆర్జిత టికెట్లు పొందిన వారికి 4 గంటల్లో దర్శనం కలుగుతుందని తెలిపారు. నిన్న స్వామివారిని 61,904 మంది భక్తులు దర్శించు కోగా 31,205 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.3.42 కోట్లు వచ్చిందని వెల్లడించారు.

భద్రతా చర్యల్లో భాగంగా నడకదారి పొడవునా సీసీ కెమెరాలు

భద్రతా చర్యల్లో భాగంగా నడకదారి పొడవునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. పోలీసు, అటవీ, ఎస్టేట్, ఆరోగ్య శాఖ అధికారులతోపాటు దుకాణాల నిర్వాహకులతో ఈవో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలిపిరి నడక మార్గంలో తినుబండా రాలు విక్రయించే దుకాణాల్లో పండ్లు, కూరగాయలు విక్రయించరాదని సూచించారు. భక్తులు వీటిని కొనుగోలు చేసి సాధు జంతువులకు తినిపించడం వల్ల వాటి రాక పెరుగుతోందని, ఈ జంతువుల కోసం క్రూరమృగాలు అటువైపు వచ్చి భక్తులపై దాడి చేస్తున్నాయని వివరించారు.

సదాశివపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

సదాశివపేట ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో దుర్గా భవాని మందిరం వద్ద కౌండిన్య సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బహుజన చక్రవర్తి అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1650 సంవత్సరం ఆగస్టు 18న జన్మించి బహుజనులను ఏకం చేసి మోగులాయలను అంతం చేసి దాదాపు 27 కోటలను నిర్మించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనత అని కొనియాడుతు తెలియజేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జరుపుకొనుటకు అధికారికంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నేటితరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. తదన అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా అందరికీ పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కౌండిన్య సంఘం అధ్యక్షులు కోవూరి రామన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ నల్లజయరాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ నల్ల సత్యం గౌడ్, న్యాయవాది వై.భవంతరావు, ఎర్ర వీరేందర్ గౌడ్, పెద్ద నరసింహులు గౌడ్, ఎర్ర నరసింహ గౌడ్,కోవూరి రాఘవేందర్ గౌడ్,కనిగిరి ధనంజయ గౌడ్, మద్దికుంట యాదగిరి గౌడ్, తంగడపల్లి ప్రవీణ్ గౌడ్ , నల్ల కాశీగౌడ్, కరాటే మాస్టర్ అశోక్ మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి-కలెక్టర్ రవినాయక్

మహబూబ్ నగర్, ఆగస్ట్ 19 (ప్రభ న్యూస్): ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. ఎన్నికల్లో ఓటు వేయటం, ఎన్నికలలో పాల్గొనే అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో శనివారం 5కే రన్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్టేడియం నుండి " ఐ ఓట్ ఫర్ ష్యుర్" అన్న అంశంపై ఏర్పాటు చేసిన 5కే రన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ 5 కే రన్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఓటర్లు ఎన్నికలలో ఓటు ఎలా వినియోగించుకోవాలో, అదే విధంగా ఏ విధంగా ఎన్నికలలో పాల్గొనాలనే విషయంపై విస్తృతస్థాయిలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

అంతేకాక 5కే రన్ ఫిట్ నెస్ కు సైతం పనికి వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికలలో పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువ ఉన్న దృష్ట్యా ఈసారి పట్టణ ప్రాంతాల్లో ఓటు శాతం పెరిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సంచార వాహనాల ద్వారా ప్రత్యక్షంగా ఈవీఎంలను ఉపయోగించడం ద్వారా ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 5కే రన్ కు పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత, విద్యార్థులు, జిల్లా అధికారులు, సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ యాదయ్య, సమాచార శాఖ ఏడి యు. వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, సిపిఓ దశరథం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, డిఎస్పీ మహేష్, ఏపీ డి శారద, మహబూబ్ నగర్ అర్బన్ డిప్యూటీ తాసిల్దార్ రాజగోపాల్, సిబ్బంది ఇతర స్పోర్ట్స్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కు ప్రాధాన్యతపై వారి పాటల ద్వారా ఆకట్టుకున్నారు.

నాలుగో రోజుకి చేరిన మహేశ్వర్ రెడ్డి నిరశన దీక్ష - క్షీణిస్తున్న ఆరోగ్యం

ఆదిలాబాద్, ఆగష్టు 19: నిర్మల్ నిర్మల్ పట్టణం గుండా మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్యం గంట గంటకు విషమిస్తుండటంతో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు..

గంట గంటకు మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుందని వైద్యులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి పట్ల బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

కాగా, ఈరోజు బిజెపి అగ్ర నాయకులు వివేక్ వెంకటస్వామి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు వచ్చి దీక్షకు సంఘీభావం మద్దతు తెలుపనున్నారు.

లక్ష దాటిన రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు దరఖాస్తులు

అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో 8వేలకుపైగా దరఖాస్తులు
-నల్గొండ, ఖమ్మం జిల్లాలో 6వేలకుపైగా దరఖాస్తులు
-త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్సులు జారీ



హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్రంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 2021-23 మద్యం టెండర్ల కాలపరిమితి నవంబర్‌లో ముగియనున్నది. ఈ క్రమంలో మూడునెలల ముందుగానే ప్రభుత్వం 2023-25 కాలపరిమితికి ఈ నెల 4 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నది. అయితే, ఆశావహులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. శుక్రవారంతో గడువు ముగియనుండడంతో చివరి రోజు పెద్ద ఎత్తున ఆశావహులు దరఖాస్తులు చేసుకునేందుకు ఎక్సైజ్ కార్యాలయాల వద్ద బారులు తీరారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు దరఖాస్తులు లక్ష దాటాయి.అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో 8వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత నల్గొండ, ఖమ్మం జిల్లాలో 6వేలకుపైగా మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్సులు జారీ చేసేందుకు ఈ నెల 3న ఎక్సైజ్‌శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న లైసెన్సులు నవంబర్ 30వ తేదీతో ముగియనున్నారు. కొత్తగా జారీ చేయనున్న లైసెన్సులు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.పాత విధానం ద్వారా ఈ సారి మద్యం దుకాణాల లైసెన్సులను ఎక్సైజ్‌శాఖ జారీ చేయనున్నది. ఇక మద్యం దుకాణాల్లో ప్రభుత్వం గౌడ కులస్తులకు 15శాతం రిజర్వేషన్లు కేటాయించగా.. ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు మరో ఐదుశాతం రిజర్వేషన్లు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులకు 363, దళితులకు 262, గిరిజనులకు 131 కలిపి మొత్తం 756 మద్యం దుకాణాలు రిజర్వేషన్ల ప్రాతిపాదికన కేటాయించనుండగా.. మిగతా 1,864 మద్యం దుకాణాలు జనరల్ కేటగిరి కింద లైసెన్సులు జారీ చేయనున్నారు. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలు లాటరీ ద్వారా దుకాణాల లైసెన్సులను కేటాయించనున్నారు.

ఆగస్టు 26, 27న మారథాన్-2023

వివరాలు వెల్లడించిన డీజీపీ అంజనీకుమార్

హైదరాబాద్, ఆగష్టు 19: గత తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యల కారణంగా హైదరాబాద్ నగరం ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి నగరాలతో పోటీ పడే స్థాయికి చేరుకుందని తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ, ఎన్ఎండీసీతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తం గా నిర్వహిస్తున్న 'ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్-2023' 12వ ఎడిషన్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమం గురువారం బంజారా హిల్స్‌లోని హయత్ ప్లేస్ హోటల్‌లో నిర్వహించారు. ఆగస్టు 26, 27 తేదీల్లో నిర్వహించనున్న మారథాన్ వివరాలను రేస్ డైరెక్టర్ ప్రశాంత మోర్పారియా వెల్లడించారు. మారథాన్ లో భాగంగా ఆగస్టు 26న హైటెక్స్ వద్ద 5కే రన్ ప్రారంభం కానున్నది. ఆగస్టు 27న ఉదయం 4:30 గంటలకు పీపుల్స్ ప్లాజా వద్ద ఫుల్ మారథాన్, 5:30గంటలకు హాఫ్ మారథాన్, ఉదయం 6:30గంటలకు మాదాపూర్‌లోని హైటెక్స్ వద్ద 10కే రన్‌ప్రారంభం కానున్నదని తెలిపారు. ఈ మారథాన్‌లో దేశవిదేశాలకు చెందిన సుమారు 20వేల మంది రన్నర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్న తరుణంలో హైదరాబాద్ అనేక నగరాలతో పోటీ పడుతున్నదని తెలిపారు. హైదరాబాద్ మారథాన్‌లో పోలీసుశాఖ కూడా చురుకైన పాత్ర పోషిస్తుందని, ఈవెంట్‌కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండీసీ సీఎండీ అమితవా ముఖర్జీ, నిరీష్ లాలన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని మెచ్చే బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఆగష్టు 19: బీఆర్ ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగు తూనే ఉంది. సీఎం కేసీఆర్ పాలనలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారు. శనివారం పెద్దపల్లి మండలం కాపులపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో.. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపారని కొనియాడారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ వంటి పథకాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ అభివృద్ధి సాధిస్తుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతు న్నాయి నారు.పని చేసే ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇన్నేండ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి మరోసారి బీఆర్ఎస్ ప్రభు త్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే.. కేసీఆర్ కు ప్రజలు గుర్తొస్తారు.. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

హైదరాబాద్, ఆగష్టు 19:ఎన్నికలప్పుడే సీఎం కేసీఆర్ కు ప్రజలు గుర్తుకొస్తారని భాజపా రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. అర్హులైన ప్రతి ఒకరికీ రెండు పడకగదుల ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్ హైదరాబాద్ రామంతా పూర్ లో చేపట్టిన 48 గంటల నిరసన దీక్షలో లక్ష్మణ్ పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చిన సీఎం కేసీఆర్ వాటి ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందు కు కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలిపారు.గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు పథకాలు నియోజకవర్గంలో పది మందికి కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే భారాస ప్రజాప్రతినిధులకు 30శాతం కమీషన్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొం దన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. అర్హులైన ప్రతిఒకరికీ రాష్ట్ర సంక్షేమ పథకాలు అదేవిధంగా పోరాటం చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ఆశ చూపి భారాసలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కుల వృత్తులను గతంలో పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని లక్ష్మణ్ గుర్తు చేశారు.

జన్ ధన్ ఖాతాల కొత్త మైలురాయి పట్ల హర్షం ప్రకటించిన ప్రధానమంత్రి 50 కోట్లు దాటిన జన్ ధన్ ఖాతాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 19:దేశంలో జన్ ధన్ ఖాతాలు కొత్త మైలురాయిని చేరడం పట్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హర్షం ప్రకటించారు. దేశంలో జన్ ధన్ ఖాతాల సంఖ్య 50 కోట్లు దాటింది.వీటిలో సగం ఖాతాలు నారీశక్తి ఖాతాలేనని తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని శ్రీ మోదీ అన్నారు.ఈ మేరకు పిఐబి ఇండియా చేసిన ట్వీట్ కు పిఎం స్పందిస్తూ"ఇది ఒక అద్భుతమైన మైలురాయి. వీటిలో సగానికి పైగా ఖాతాలు నారీశక్తివే కావడం ఆనందదాయకం. 67% ఖాతాలు గ్రామీణ, సెమి-అర్బన్ ప్రాంతాల్లో తెరిపించడమే కాదు, మన దేశంలో ప్రతీ మారుమూల ప్రాంతాలకు ఫైనాన్షియల్ ఇంక్లూజన్ ప్రయోజనాలు అందడానికి మేం హామీ ఇస్తున్నాం" అని ట్వీట్ చేశారు.

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి తప్పిన ప్రమాదం

అమరావతి, ఆగష్టు 19:కృష్ణా జిల్లా గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కాన్వాయ్‌కు ప్రమాదం జరిగింది. తెలంగా

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి-అదనపు కలెక్టర్

సర్సాపూర్, ఆగస్టు 19 : ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గానూ 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం సర్సాపూర్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం నుంచి స్థానిక అల్లూరి సీతారామరాజు కళాశాల వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ పాల్గొని 5కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మన జన్మ హక్కుగా భావించి ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని విద్యార్థులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కమలాద్రి, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్‌గా డాక్టర్ బద్దం మధుశేఖర్

ఆర్మూర్ (నిజామాబాద్) ఆగష్టు 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్‌గా డాక్టర్ బద్దం మధుశేఖర్ నియమితులయ్యారు . నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన ఎంజే దవాఖాన నిర్వాహకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ బద్దం మధుశేఖర్ ను చైర్మన్ గా నామినేట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మధుశేఖర్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ని వేల్పూర్‌లోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుశేఖర్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తనకు అత్యంత ఆప్తుడైన డాక్టర్ మధు శేఖర్‌కు ప్రతిష్టాత్మక పదవి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చైర్మన్‌గా ఉంటున్న ఇనిస్టిట్యూట్‌ను కార్పొరేషన్‌గా మార్చి తొలి చైర్మన్‌గా డాక్టర్ మధుశేఖర్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. చైర్మన్‌తో సహా మొత్తం 13మందితో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహించనున్నది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ సంస్థలో చైర్మన్‌తో పాటు మొత్తం 13 మంది సభ్యులు ఉంటారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆరోగ్య సంరక్షణా సిబ్బంది కోసం శిక్షణ ఇచ్చే ఉన్నత స్థాయి సంస్థ ఇది. ప్రజారోగ్యం, వైద్యరంగంలో వివిధ అధ్యయనాలను చేపట్టేందుకు పరిశోధనా సంస్థగా పని చేస్తుందని మంత్రి వివరించారు.

ఎస్.సి, ఎస్టిలలో ఎంటర్ ప్రెన్యూర్షిప్ సంస్కృతి పెంచేలా అవగాహన

న్యూఢిల్లీ, ఆగష్టు 19:కేంద్ర చిన్న మధ్యతరహా ఎంటర్ప్రైజెస్(ఎం.ఎస్.ఎం.ఇ), 2023 ఆగస్టు 18న జార్ఖండ్ లోని గుమ్లా టౌన్ హాల్ లో జాతీయ ఎస్.సి, ఎస్.టి హబ్ సమ్మేళనాన్ని నిర్వహించింది. ఎంటర్ప్రెన్యుయర్షిప్ సంస్కృతిని పెంపొందించడానికి, ఎన్.ఎస్.ఎస్.హెచ్ పథకం, మంత్రిత్వశాఖకు చెందిన ఇతర పథకాల గురించి అవగాహన కల్పించడానికి ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.

కేంద్ర ఎం.ఎస్.ఎం.ఇ శాఖ సహాయమంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారితో పాటు జార్ఖండ్ ప్రభుత్వం పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ జితేంద్ర కుమార్ సింగ్, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సమ్మేళనంలో 650 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ప్రస్తుత పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ, భారతీయ ఆర్థిక వ్యవస్థలో ఎం.ఎస్.ఎం.ఇ రంగం దేశ జిడిపి కి తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.

అలాగే దేశ నంచి జరిగే మొత్తం ఎగుమతులలో ఎం.ఎస్.ఎం.ఇ ల పాత్ర గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి, ఎం.ఎస్.ఎం.ఇలు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణకు ఎంతో దోహదపడుతున్నాయన్నారు.

జార్ఖండ్ ఎం.ఎస్.ఎం.ఇ రంగానికి ఎన్నో రకాల సహజవనరులు అందుబాటులో ఉన్నాయన, ఖనిజాల ఆధారిత యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఇది అద్భుతమైన గమ్యస్థానమని ఆయన అన్నారు. అటవీ, ఖనిజాధారిత పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ఈ యూనిట్లు నిలదొక్కుకోవడానికి తమ ప్రభుత్వం పలు మద్దతు చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ఎం.ఎస్.ఎం. ఇ రంగానికి సాధికారత కల్పించచచేందుకు ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల ముఖ్యాంశాలను ఆయన వివరించారు. ఈ సమ్మేళనం ద్వారా, ఎస్.సి, ఎస్.టి ఎంటర్ప్రెన్యుయర్లు వినూత్న ఆలోచనలతో ముందుకు రావడానికి వీలు కలుగుతుందని, వివిధ వ్యాపార అవకాశాలతో ముందుకు రావడానికి, ఈ పథకాల నుంచి గరిష్ఠ స్థాయి లో ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమ్మేళనంలో మాట్లాడుతూ, ఎం.ఎస్.ఎం. ఇ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి మెర్సీ ఎపావో, జాతీయ ఎస్.సి?ఎస్.గి హబ్ పథకం కింద, ఎస్.సి, ఎస్.టి ఎంటర్ప్రెన్యుయర్ల కోసం

ఎం.ఎస్.ఎం.ఇ రంగంలో అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. సిపిఎస్ఇలు, బ్యాంకులు, ఇతర రుణ సహాయ సంస్థల చేత ఒక ప్రత్యేక టెక్నికల్ సెషన్ ఏర్పాటు చేసి ఎస్.సి, ఎస్.టి ఎంటర్ప్రెన్యుయర్లకు అవగాహన కల్పించారు.

ఒ.ఎన్.జి.సి,బిఎన్ఎన్ఎల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తమ వద్ద వెండర్లుగా పేర్లు నమోదు చేసుకోవడానికి గల ప్రక్రియను తెలిపారు. ఎన్.సి, ఎన్.టి ల యాజమాన్యంలోని ఎం.ఎస్.ఎం.ఇ లనుంచి పొందగల వివిధ ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ, ఎస్.ఐ.డి.బి.ఐ, ఐఎఫ్బిఐ వెంచర్ కాపిటల్ ఫండ్స్, నాబార్డ్ సంస్థలు ఎం.ఎస్.ఎం.ఇ రంగానికి అందిస్తున్న రుణసదుపాయాల గురించి వివరించాయి. ఇతర ప్రభుత్వ సంస్థలైన కె.వి.ఐ.సి, ఎం.ఎస్.ఎం.ఇ?డిఎఫ్ఒ, ట్రైఫెడ్, జిఇఎం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎం.ఎస్.ఎం.ఇకి తమ తరఫున అందిస్తున్న సేవల గురించి తెలిపాయి..

ఈ కార్యక్రమంలో ఫెసిలిటేషన్ డెస్కు ఏర్పాటు చేసి ఎస్.సి, ఎస్.టి ఎం.ఎస్.ఇ లకు అక్కడికక్కడే ఉదయం పథకం రిజిస్ట్రేషన్లకు వీలు కల్పించారు.

సమ్మిళిత అభివృద్ధికి, దేశంలో ఎస్.సి, ఎస్టి కమ్యూనిటీలలో ఎంటర్ప్రెన్యుయర్షిప్ సంస్కృతిని పెంపొందించడానికి, పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ విధానం కింద, 4 శాతం పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ ప్రక్రియలో అవి క్రియాశీలంగా పాలుపంచుకునేట్లు చేయడానికి వీరి పాత్ర ఎంతో కీలకమని తెలియజేయడం జరిగింది.

రెండవ ఎంసిఎ నావ, యార్డ్ 76 (ఎల్ఎస్ఎఎం 8)ను విశాఖపట్నంలోని ఎం/ఎ స్ సెకాన్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగష్టు 19: రెండవ క్షిపణి కమ్ మందుగుండు సామాగ్రి (మిస్సైల్ కమ్ అమ్యునిషన్ – ఎంసిఎ) నావ, యార్డ్ 76 (ఎల్ఎస్ఎఎం 8)ను యుద్ధనౌకల ఉత్పత్తి సూపరింటెండెంట్ (విశాఖపట్నం) కమడోర్ జి రవి 18 ఆగస్టు 2023న ఆంధ్రప్రదేశ్‌లోని, తూర్పుగోదావరిలో, గుట్టెనదీవి (ఎం/ఎ స్ సెకాన్ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రయోగస్థానం)లో ప్రారంభించారు.

స్వదేశీ తయారీదారుల నుంచి సేకరించిన అన్ని ప్రధాన, అనుబంధ పరికరాలు/ వ్యవస్థలతో, ఈ నావ రక్షణ మంత్రిత్వ శాఖ మేక్ ఇన్ ఇండియా చొరవకు సగర్వ పతాకధారి.

ఈ 08 లీ ఎంసిఎ నావ నిర్మాణానికి కాంట్రాక్టును భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ చొరవలకు అనుగుణంగా ఎంఎస్ఎంఇ అయిన ఎం/ఎ స్ సెకాన్ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నంతో కుదుర్చుకున్నారు.

ఈ నావను 30 ఏళ్ళ సేవా కాలంతో నిర్మిస్తున్నారు. ఎంసిఎ నావల అందుబాటు అన్నది రవాణా, వస్తువులను ఓడమీదకు ఎక్కించడం, దించడం/ రేవుల పక్కన, బయిట నౌకాశ్రయాలలో భారతీయ నావికాదళ నౌకలకు మందుగుండు సామాగ్రి, ఆయుధాలను అందించడం సౌలభ్యత వంటి కార్యాచరణ హామీలను నెరవేర్చడాన్ని వేగవంతం చేస్తుంది.

గుండెపోటుతో యువ నటుడు దుర్మరణం

ముంబై, ఆగష్టు 19: ఈ ప్రపంచంలో కరోనా కాలు మోపిన ప్పటి నుంచి గుండెపోటు మరణాలు పెరిగిపోయాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా పదేళ్ల పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వాళ్లలో గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. మన దేశంలో ఈ మధ్య గుండెపోటుతో మరణిస్తున్న సినిమా వాళ్ల సంఖ్య పెరుగుతున్నది. సిద్ధార్థ్ శుక్లా, పునీత్ రాజ్‌కుమార్‌లు గుండెపోటుతోనే ప్రాణాలు కోల్పోయారు. తాజాగా హిందీ, తమిళ భాషల్లో మంచి పేరు తెచ్చుకున్న నటుడు పవన్ గుండెపోటుతో మృతిచెందాడు.

ముంబైలో తెల్లవారుజామున 5 గంటలకు ఛాతిలో తీవ్రంగా నొప్పి రావడంతో ఆయన ప్రాణాలు కోల్పోయాడు. పవన్ స్వస్థలం కర్ణాటకలోని మాండ్యా జిల్లా. దాంతో ఆయన మృతదేహాన్ని మాండ్యాకు తరలించారు. అక్కడ పవన్ కుటుంబసభ్యులు ఆయనకు అంతిమ సంస్కారాలు చేయనున్నారు.

ఆదివారం నుండి కిలో రూ.40 రిటైల్ ధరకు టమోటాల విక్రయం

న్యూఢిల్లీ, ఆగష్టు 19:టోకో, రిటైల్ మార్కెట్‌లలో టమోటా ధరలు తగ్గుముఖం పట్టిన దృష్ట్యా 2023 ఆగస్టు 20 నుండి కిలో టమోటా రూ.40/- రిటైల్ ధరకు విక్రయించాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ ఎన్.సి.సి.ఎఫ్, నాఫెడ్ సంస్థలను ఆదేశించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో టమోటాల రిటైల్ విక్రయం జూలై 14, 2023 నుండి ప్రారంభమైంది. ఈ రోజు వరకు దేశంలోని ప్రధాన వినియోగ కేంద్రాల్లోని రిటైల్ వినియోగదారులకు నిరంతరం పంపిణీ చేయబడే రెండు ఏజెన్సీల ద్వారా 15 లక్షల కిలోల టమోటాలు కొనుగోలు చేయబడ్డాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, రాజస్థాన్ (జైపూర్, కోటా), ఉత్తరప్రదేశ్ (లక్నో, కాన్పూర్, వారణాసి, ప్రయాగ్‌రాజ్), బీహార్ (పాట్నా, ముజఫర్‌పూర్, అర్రా, బక్సర్) తదితర ప్రాంతాలలో రిటైల్ టొమాటో విక్రయాలు జరిగాయి. ఎన్.సి.సి.ఎఫ్ మరియు నాఫెడ్ ద్వారా సేకరించిన టమోటాల రిటైల్ ధర మొదట్లో కిలోకు రూ.90/-గా నిర్ణయించబడింది, ఇది వినియోగదారులకు ప్రయోజనం కలిగించే విధంగా ధరల తగ్గుదలకు అనుగుణంగా వరుసగా మరింతగా తగ్గించబడింది. చివరిగా 15.08.2023న కిలో టమోటా ధరను రూ.50/-కి తగ్గించడం జరిగింది, ఇది 20.08.2023 నుంచి కిలోకు రూ.40/-కి తగ్గనుంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు, ఎన్‌సిసిఎఫ్ మరియు నాఫెడ్ గత నెలలో రిటైల్ ధరలు గరిష్ఠంగా పెరిగిన ప్రధాన వినియోగ కేంద్రాలలో ఏకకాలంలో చేరవేడయడానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు మహారాష్ట్రలోని మండీల నుండి టమోటా సేకరణను ప్రారంభించిన విషయం గుర్తుండే ఉంటుంది.

50 కోట్లు దాటిన జన్ ధన్ ఖాతాల సంఖ్య

న్యూఢిల్లీ, ఆగష్టు 19:ప్రధాన మంత్రి జన్ ధన్ యోజనగా (పీఎంజేడీవై) ప్రసిద్ధి చెందిన 'ది నేషనల్ మిషన్ ఆన్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్' 2014 ఆగస్టు 28న ప్రారంభమైంది, ఇప్పటికి దాదాపు 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. బ్యాంకులు సమర్పించిన తాజా నివేదికల ప్రకారం, ఈ నెల 9వ తేదీ నాటికి మొత్తం జన్ ధన్ ఖాతాల సంఖ్య 50 కోట్లు దాటింది. ఈ ఖాతాల్లో 56% ఖాతాలు మహిళలవి, 67% ఖాతాలు గ్రామీణ/ సెమి-అర్బన్ ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయి. ఈ ఖాతాల్లోని నగదు జమల మొత్తం రూ.2.03 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. ఈ ఖాతాల కోసం దాదాపు 34 కోట్ల రూపే కార్డులను ఉచితంగా జారీ చేశారు. పీఎంజేడీవై ఖాతాల్లో నగటు నగదు నిల్వ రూ.4,076. 5.5 కోట్లకు పైగా పీఎంజేడీవై ఖాతాలు డీబీటీ ప్రయోజనాలు పొందుతున్నాయి.

పీఎంజేడీవై పథకం దేశ ఆర్థిక స్వరూపాన్ని మార్చడంలో విజయం సాధించింది. పెద్దల బ్యాంకు ఖాతాల విషయంలో సంతృప్తికర స్థాయికి చేరువైంది. సాంకేతికత, సహకారం, ఆవిష్కరణల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థ చివరి మైలును కూడా చేరేందుకు చేసిన ప్రయత్నంతో పీఎంజేడీవై విజయవంతం అయింది.

పీఎంజేడీవై ఖాతాదార్ల ఖాతాల్లో కనీస నగదు నిల్వ అవసరం లేదు. రూ. 2 లక్షల ప్రమాద బీమా, ఉచితంగా రూపే డెబిట్ కార్డు, రూ.10,000 వరకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం వంటి బహుళ ప్రయోజనాలు ఈ ఖాతా ద్వారా అందుతున్నాయి.

పారిశ్రామికవేత్త రతన్ టాటాకు ఉద్యోగ రత్న అవార్డు..

హైదరాబాద్, ఆగష్టు 19: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ చైర్మన్ ఎమిరిటస్ రతన్ టాటాను మహారాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ శనివారం రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించారు. రతన్ టాటా ఆరోగ్య సమస్యలతో బాధపడపడుతుండగా ఇంటి వద్దనే అవార్డును సీఎం అందజేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. రతన్ టాటా, టాటా గ్రూప్స్ దేశానికి ఎనలేని సేవలందించాయన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డును స్వీకరించిన రతన్ టాటాకు ధన్యవాదాలు తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. జులై 28న రతన్ టాటాకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆ రాష్ట్ర పరిశ్రమల మంతి ఉదయ్ సామంత్ ప్రకటించారు. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అజిత్ పవార్, పరిశ్రమల శాఖ మంత్రితో కూడిన కమిటీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది.

అఖిల భారత మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలోని సి.ఆర్.పి.ఎఫ్. గ్రూప్ సెంటర్

న్యూఢిల్లీ, ఆగష్టు 19:కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిల భారత మొక్కల పెంపకం ప్రచార కార్యక్రమం కింద – కేంద్ర హోం మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలోని సి.ఆర్.పి.ఎఫ్. గ్రూప్ సెంటర్ లో 4 కోట్లవ మొక్కను నాటారు.

కేంద్ర రిజర్వు పోలీసు దళం (సి.ఆర్.పి.ఎఫ్) కి చెందిన 8 వేర్వేరు ప్రాంగణాల్లో 165 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించిన 15 భవనాలను కూడా శ్రీ అమిత్ షా ప్రారంభించారు. వీటిలో 102 ర్యాపిడ్ టాస్క్ ఫోర్స్ వద్ద 57 కోట్ల రూపాయలతో నిర్మించిన 220 కుటుంబ వసతి గృహాలు; రాయ్ పూర్ లోని గ్రూప్ సెంటర్ లో 17 కోట్ల రూపాయలతో నిర్మించిన 50 పడకల ఆసుపత్రి; జోధ్‌పూర్ లోని రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ వద్ద 16 కోట్ల రూపాయలతో నిర్మించిన పరిపాలనా భవనం, క్వార్టర్ గార్డ్, పరేడ్ గ్రౌండ్; రాయ్‌పూర్ గ్రూప్ సెంటర్ లో 11 కోట్ల రూపాయల వ్యయంతో 240 మంది పురుషుల బ్యారక్ నిర్మాణంతో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ఆసుఎత్రులు, జిమ్ లు, వెన్ లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, క్యాంటీన్లు మొదలైనవి ఉన్నాయి. కేంద్ర హోంశాఖ కార్యదర్శి తో పాటు, సి.ఆర్.పి.ఎఫ్., సి.ఐ.ఎస్.ఎఫ్., ఎన్.ఎస్.జి., ఎన్.డి.ఆర్.ఎఫ్., ఐ.టి.బి.పి., ఎస్.ఎస్.బి., బి.ఎస్.ఎఫ్., అస్సాం రైఫిల్స్ వంటి వివిధ కేంద్ర బలగాల డైరెక్టర్ జనరళ్ళు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో, ఈ రోజు అన్ని కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు (సి.ఏ.పి.ఎఫ్. లకు) ముఖ్యమైన రోజు అని అన్నారు. 2023 డిసెంబరు నాటికి 5 కోట్ల మొక్కలను నాటాలని మూడేళ్ల క్రితమే తీర్మానించామని, ఈ లక్ష్యం నెరవేరిన అనంతరం వాటిని ప్రపంచానికి అంకితం చేస్తామని చెప్పారు. 2023 డిసెంబరు నాటికి 5 కోట్ మొక్కలు నాటాలనే లక్ష్యం నెరవేరుతుందని శ్రీ షా విశ్వాసం వ్యక్తం చేశారు. అసాధ్యమని అనిపించే ఈ పనిని సుసాధ్యం గా మార్చడానికి, మన కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది, వారి కుటుంబీకులందరూ దీనిని సవాలుగా స్వీకరించారని, మొక్కలను తమ స్నేహితులుగా భావించి, వాటి సంరక్షణకు తగిన సమయాన్ని వెచ్చించారని ఆయన వ్యాఖ్యానించారు. నేడు 40 మిలియన్ల మొక్కలు నాటడం ద్వారా, భూమిని పచ్చగా మార్చడంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆయన అన్నారు. ధైర్యసాహసాలతో పాటు భూమి, వాతావరణ మార్పుల పరిరక్షణ పట్ల కేంద్ర సాయుధ పోలీసు బలగాల సున్నితత్వానికి సంబంధించిన కొత్త కోణాన్ని ఈ కార్యక్రమం మనకు తెలియజేస్తుంది. ఈ ఏడాది ఒక కోటి 50 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, నేటి వరకు మొత్తం 4 కోట్ల మొక్కలు నాటామని, త్వరలో 5 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ రోజు, దేశ భద్రత కోసం అత్యున్నత త్యాగం చేయడంతో పాటు, ముందుండి నడిపించి అందరి మనోధైర్యాన్ని పెంపొందించడం ద్వారా అద్భుతమైన ఉదాహరణగా నిలిచిన పరమవీర చక్ర అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కల్నల్ ఎ.బి. తారాపూర్ జయంతి అని కేంద్ర హోంమంత్రి తెలియజేశారు. అండమాన్-నికోబార్ లోని ఒక ద్వీపానికి లెఫ్టినెంట్ కల్నల్ ఎ.బి. తారాపూర్ పేరు పెట్టడం ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపారనీ, ఆయన ప్రజల హృదయా ల్లో, మనస్సుల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా చేశారని శ్రీ షా పేర్కొన్నారు.

5 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో చేపట్టిన "అఖిల భారత మొక్కలు పెంచే కార్యక్రమం" పర్యావరణ పరిరక్షణలో మహా కుంభ మేళా వంటిదని శ్రీ అమిత్ షా అభివర్ణించారు. మన కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది దేశ అంతర్గత భద్రతను నిర్ధారించడానికి, వారి ధైర్యం, త్యాగం, అంకితభావం, కృషితో సరిహద్దులను రక్షించడానికి ఎల్లప్పుడూ స్థిరంగా నిలబడి ఉన్నారని ఆయన ప్రశంసించారు. దేశ అంతర్గత భద్రత, విపత్తు నిర్వహణ, సరిహద్దు భద్రత, సరిహద్దుల్లో ఉన్న మొదటి గ్రామాలకు ప్రజా సౌకర్యాలను నిర్మించడం తో పాటు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఇప్పుడు మొక్కలు పెంచే కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు అపూర్వమైన కృషి చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు లేదా కోవిడ్-19 వంటి మహమ్మారి ఏదైనా సరే, ప్రతి సంక్షోభంలోనూ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి వెనుకాడకుండా ప్రజల పక్షాన నిలబడేందుకు అచంచలమైన నిబద్ధతను కనబరిచాయని అమిత్ షా అభినందించారు. "వైబ్రంట్ విలేజ్" కార్యక్రమం ద్వారా, దేశ సరిహద్దుల్లో ఉన్న మన మొదటి గ్రామాలకు ప్రజా సేవ, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా మన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు నిర్ధారిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మరో కోణాన్ని జోడించామని, ఇందులో మన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు 4 కోట్ల మొక్కలు నాటడం, పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో స్థిరమైన ప్రయత్నాలు చేశాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి 5 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని సాధిస్తాయని ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు భద్రతా సంబంధిత సంస్థలు అందించే అతిపెద్ద సహకారం ఇది అని శ్రీ షా తెలిపారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు అన్నీ కలిసి 4 కోట్ల మొక్కలు నాటాయని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారులు వివిధ స్థాయిల్లో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారని, ఆయన చెప్పారు. వివిధ కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు చెందిన డి.జి.లు అందరూ ఈ కార్యక్రమానికి నిబద్ధతను చూపించారు, ప్లాటూన్ మరియు సెక్టార్ స్థాయిల్లో అందరూ ఈ కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా స్వీకరించారు. పలు చోట్ల చిన్న మొక్కలను సంరక్షించేందుకు రక్షణ కంచెలు, వలలు ఏర్పాటు చేసి వాటి సంరక్షణ కోసం కందకాలు కూడా తవ్వారు. ఈ ప్రయత్నాల వల్ల ఇప్పుడు 4 కోట్ల చెట్లు భూమిని పచ్చగా మారుస్తున్నాయని ఆయన చెప్పారు.

మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, ఈరోజు నాటిన చెట్టు భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ను అందిస్తుందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతింటోందనీ, ఫలితంగా భవిష్యత్తులో సౌర కిరణాలు నేరుగా భూమిపై ప్రభావం చూపుతాయనీ, దీని వల్ల భూమి మానవ జీవనానికి సురక్షితంగా ఉండదనీ శ్రీ అమిత్ షా వివరించారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడం ద్వారా కార్బన్-డై-ఆక్సైడ్ విడుదలను తగ్గించడం ఒక్కటే మార్గమని ఆయన చెప్పారు. మొక్కలు నాటేటప్పుడు రెండు అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు శ్రీ షా తెలిపారు. మొదటి అంశం – నాటిన మొక్కలు సుదీర్ఘ జీవితకాలం కలిగి ఉండాలి. రెండవ అంశం – అవి పీపల్, మర్రి, వేప, జామున్ వంటి గరిష్ట ఆక్సిజన్ విడుదల చేసేవిగా ఉండాలి. ఈ చెట్లు 60 నుంచి 100 శాతం వరకు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయనీ, అనేక సంవత్సరాల పాటు భూమిని పరిరక్షించడానికి దోహదం చేస్తాయని ఆయన చెప్పారు.

భారతదేశాన్ని వివిధ రంగాలలో అభివృద్ధి చేసి, ఆత్మనిర్భర్ గా మార్చేందుకు, తద్వారా ప్రపంచంలో మన దేశ స్థానాన్ని బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కృషి చేశారని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు. మన వారసత్వం, సంస్కృతి ఎల్లప్పుడూ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్నాయని, మన మనోభావాలు, చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనం ఎల్లప్పుడూ హామీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. హరిత విప్లవం ద్వారా వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్ పై పోరాటంలో భారతదేశాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అగ్రగామిగా నిలిపారని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ కారణంగానే "వసుధైవ కుటుంబకం" – ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు, జి-20 మిషన్ ఇతివృత్తంగా స్వీకరించడం జరిగిందని, శ్రీ షా తెలియజేశారు. ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒక గ్రిడ్ ను రూపొందించే లక్ష్యంతో ఫ్రాన్స్ తో కలిసి భారతదేశం అంతర్జాతీయ సౌర కూటమిని ప్రారంభించిందని కూడా ఆయన తెలిపారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ కూటమిలో పాల్గొంటున్నాయి, సహకరిస్తున్నాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత

సీఎం కేసీఆర్ మహాత్ముడు- మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 19:కేసీఆర్ ఒక మహాత్ముడు అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, త్రీవీలర్ స్కూటర్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ష రూపాయల చెక్కుల పంపిణీ, చదువుకున్న దివ్యాంగులకు త్రీ వీలర్స్ స్కూటర్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎవరికీ రాని ఆలోచన కేసీఆర్ చేశారన్నారు. ఇన్నేళ్ల స్వాతంత్ర్య దేశంలో మైనార్టీలను ఓట్లను ఉపయోగించుకున్న రాజకీయ పార్టీలను చూశాం.. కానీ వారి సంక్షేమం గురించి ఎవరూ ఆలోచన చేయలేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఉచితంగా లక్ష రూపాయలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. జిల్లాలో మొదటి విడతగా మైనార్టీలకు 497 మందికి లక్ష రూపాయల చెక్కులను, దివ్యాంగులకు 17మందికి త్రీవీలర్ స్కూటర్స్, లాప్ టాప్, స్మార్ట్ ఫోన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్, శామీర్ పేట జెడ్పీటీసీ అనిత, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మహిళా శిశు, వికలాంగ, వృద్ధుల అభివృద్ధి శాఖ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా మైనార్టీల అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ ఖాసీం, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం రాజస్థాన్‌తో దీర్ఘకాలిక విద్యుత్ వినియోగ ఒప్పందం కుదుర్చుకున్న ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్

న్యూఢిల్లీ, ఆగష్టు 19:కేంద్ర బొగ్గు మంత్రిత్వ ఆధ్వర్యంలో పని చేసే నవరత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఔఒఅ ఇండియా లిమిటెడ్, 300 మెగావాట్ల సౌర విద్యుత్‌ను సరఫరా కోసం సీపీఎస్‌యూ పథకం కింద రాజస్థాన్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్‌తో దీర్ఘకాలిక విద్యుత్ వినియోగ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎన్ఎల్‌సీఐఎల్‌కు ప్రస్తుతం 1,421 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఉంది. కంపెనీ కార్పొరేట్ ప్రణాళిక ప్రకారం, 2030 నాటికి 6,031 మెగావాట్ల సామర్థ్యానికి చేరుకోవాలని ఆలోచిస్తోంది.

పోటీ బిడ్డింగ్ ద్వారా, 'ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' (ఐఆర్ఈడీఏ) సీపీఎస్‌యూ పథకం దశ-ఎఎ ట్రంచ్-ఎఎఎలో ఈ కంపెనీ 510 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని దక్కించుకుంది. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లా బార్సింగ్‌సర్‌లో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ సామర్థ్యం ప్రస్తుతం పని చేస్తోంది. ప్రాజెక్టు ఈపీసీ కాంట్రాక్టును పోటీ బిడ్డింగ్ ద్వారా టాటా పవర్ సోలార్ సిస్టమ్స్ దక్కించుకుంది.

రాజస్థాన్ రాష్ట్రానికి వచ్చే 25 సంవత్సరాలకు సౌర విద్యుత్ సరఫరా కోసం, 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు విద్యుత్ వినియోగ ఒప్పందంపై ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, రాజస్థాన్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌యూవీఎన్ఎల్) ఈ నెల 17న జైపుర్‌లో సంతకాలు చేశాయి. ఆర్‌యూవీఎన్ఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ డి.కె.జైన్, శ్రీ డి.పి.సింగ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. రెండు సంస్థల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ప్రాజెక్టు నుంచి ఏటా 750 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆ మొత్తం రాజస్థాన్ రాష్ట్రానికి సరఫరా అవుతుంది. పునరుత్పాదక కొనుగోలు బాధ్యత లక్ష్యాలను చేరుకోవడంలో రాజస్థాన్ ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టు సాయపడుతుంది. ప్రాజెక్టు నుంచి ఉత్పత్తి చేసిన విద్యుత్తు ప్రతి సంవత్సరం 0.726 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గిస్తుంది. పునరుత్పాదక ఇంధన రంగంలో, తమిళనాడులో ప్రస్తుతం ఉన్న 1.40 గిగావాట్ల సామర్థ్యం కాకుండా, ఎన్ఎల్‌సీఐఎల్ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ఇదే తొలిసారి.

ఆగస్టు 24 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న జీ-20 వాణిజ్యం, పెట్టుబడుల మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 19:జైపూర్‌లో 2023 ఆగస్టు 24 నుంచి రెండు రోజుల పాటు జీ-20 వాణిజ్యం, పెట్టుబడుల మంత్రుల సమావేశం జరుగుతుంది. ఆగస్టు 24, 25 తేదీల్లో జరిగే సమావేశానికి ముందు వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 4వ సమావేశం భారతదేశం అధ్యక్షతన జైపూర్‌లో ఆగస్టు 21,22 తేదీల్లో సమావేశం అవుతుంది. వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ మొదటి మూడు సమావేశాలు ముంబై, బెంగళూరు, కెవాడియాలో జరిగాయి. జీ-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు చెందిన వాణిజ్య మంత్రులు/ కార్యదర్శులు,, ప్రాంతీయ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సహా 300 కు పైగా ప్రతినిధులు రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో పాల్గొంటారు. ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడి సంబంధిత అంశాలపై ఏకాభిప్రాయాన్ని సాధించే అంశంపై దృష్టి సారించి చర్చలు జరుగుతాయి. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ప్రతిపాదించిన కార్యాచరణ-ఆధారిత అంశాలను కూడా సమావేశంలో చర్చిస్తారు.

వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ మొదటి రెండు సమావేశాలలో స్థితిస్థాపక వాణిజ్యం, ప్రపంచ విలువ గొలుసులు,, ప్రపంచ వాణిజ్యంలో ఎంఎస్ఎంఈ లను సమగ్రపరచడం, వాణిజ్యం రవాణా, ప్రపంచ వాణిజ్య సంస్థ సంస్కరణ అంశాలపై జీ-20 సభ్య దేశాలు / ఆహ్వానిత దేశాల ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు.

ఈ రెండు సమావేశాల్లో పాల్గొన్న నిపుణులు గుర్తించిన ప్రాధాన్యత అంశాలకు సంబంధించి ప్రతి అంశాన్ని లోతుగా చర్చింది వాటి నుండి వెలువడే ఫలితాలను వివరిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ చర్చలలో పాల్గొన్న జీ-20 సభ్య దేశాలు/ ఆహ్వానిత దేశాల ప్రతినిధులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు/సూచనల ఆధారంగా అధ్యక్ష హోదాలో భారతదేశం అధికారిక ప్రకటన, కార్యాచరణ-ఆధారిత నిర్దిష్ట ప్రతిపాదనలను రూపొందించింది.

అంతర్జాతీయ వాణిజ్య వృద్ధి ఎదుర్కొంటున్న ప్రపంచ ప్రకంపనలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమ్మిళిత వృద్ధి, ఆవిష్కరణ, ఉద్యోగ కల్పన వంటి సమిష్టి లక్ష్యాలు, స్థిరమైన అభివృద్ధి సాధించడానికి ప్రపంచ వాణిజ్య సంస్థ రూపొందించిన నియమాల ఆధారిత బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ అనివార్యమని జీ-20 పునరుద్ఘాటించింది.

దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య కార్యక్రమాలు సాంకేతికత ఆధారంగా జరుగుతున్నాయి. కాగిత రహిత వాణిజ్య వ్యవస్థ లావాదేవీల ఖర్చులను మరింత తగ్గిస్తుంది, చిన్న సరుకుల రవాణా ఖర్చులు తగ్గుతాయి. తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ కార్యకలాపాల నిర్వహణకు అవకాశం కలిగిస్తుంది. వేగంగా జరుగుతున్న డిజిటలైజింగ్ ప్రపంచంలో వాణిజ్య పోటీతత్వాన్ని తీసుకువస్తుంది అని గుర్తించిన జీ-20 ఈ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది.

అంతర్జాతీయ వాణిజ్య రంగంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ లు) ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని జీ-20 నిర్ణయించింది. ఉద్యోగాల కల్పన, జీడీపీ అభివృద్ధిలో ఎంఎస్ఎంఈ ల పాత్ర కీలకంగా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎంఎస్ఎంఈ రంగం ఎదుర్కొంటున్న వ్యాపార, వాణిజ్య సంబంధిత సమాచార లోపం, నిధుల కొరత, మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జీ-20 దేశాలు నిర్ణయించాయి.

ప్రపంచ వాణిజ్యంలో 70% గ్లోబల్ వాల్యూ చైన్స్ (ఉఅబ) ద్వారా జరుగుతుంది. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళను తట్టుకునే విధంగా గ్లోబల్ వాల్యూ చైన్స్ నిలకడగా పనిచేయడానికి సహకరించే వ్యవస్థను అభివృద్ధి చేసే అంశంపై జీ-20 దృష్టి సారించాల్సి ఉంటుంది.

ప్రపంచ వాణిజ్య సంస్థ రూపొందించిన సంస్కరణలను అమలు చేసే అంశంలో సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడానికి వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడింది. రాబోయే పదమూడవ మంత్రివర్గ సమావేశం (ఓఅ13)లో అర్థవంతమైన నిర్ణయం సాధించడానికి నిర్మాణాత్మకంగా పని చేస్తుంది.

ప్రతి ప్రాధాన్యతా అంశాలపై సభ్య దేశాల అభిప్రాయాలు, సూచనలు మంత్రివర్గ ప్రకటన మరియు దాని అనుబంధాల కోసం ముసాయిదా పాఠాన్ని తయారు చేయడంలో సహాయపడ్డాయి. వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ సమావేశాల సందర్భంగా జరిగిన చర్చలు తుది ప్రకటన మెరుగుదలకు దారితీశాయి. ప్రపంచ వాణిజ్యాన్ని కలుపుకొని పోవడానికి వాణిజ్యం, పెట్టుబడులపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ నిబద్ధతను తెలియజేస్తాయి.

ప్రపంచ వాణిజ్యం , పెట్టుబడులను వేగవంతం చేయడానికి జీ-20 సభ్యుల మధ్య విశ్వసనీయ సహకారానికిజీ-20 వాణిజ్యం, పెట్టుబడుల మంత్రుల సమావేశం మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. భారతదేశం ప్రతిపాది ంచిన వసుధైవ కుటుంబంతో స్ఫూర్తితో అభివృద్ధి సాధనలో అందరినీ కలుపుకొని, పారదర్శకంగా పని చేయడానికి ఇప్పటికే ఉన్న అవకాశాలను ఉపయోగించుకునే సాధనాలను సహ-అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

ఐదు ప్రతిపాదిత ప్రాధాన్యత అంశాల ప్రాధాన్యత గుర్తించిన భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో ముంబై, బెంగళూరు, ఏక్తా నగర్‌లలో ట్రేడ్ ఫైనాన్స్, ట్రేడ్ అండ్ టెక్నాలజీ మరియు ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సైడ్ ఈవెంట్ సెమినార్‌లను కూడా నిర్వహించింది. అన్ని స్థాయిల పాలనలో వాటాదారులను ఒకచోటచేర్చి, బలమైన ప్రపంచ వాణిజ్య పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అవసరమైన సమిష్టి చర్యలపై ఆలోచనలు చేయడం లక్ష్యంగా సమావేశాలు జరిగాయి.

మంత్రుల సాహెబు సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధుల కోసం అనేక రకాల భారతీయ టీ, కాఫీ, మసాలా దినుసులు మరియు మిల్లెట్‌లను ప్రదర్శించడానికి ప్రదర్శన నిర్వహిస్తారు. పింక్ సిటీగా గుర్తింపు పొందిన జైపూర్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడానికి జైపూర్ ప్రదర్శన జరుగుతుంది.

త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల సన్నాహాలలో భాగంగా క్షేత్ర స్థాయి లో అనేక కార్యక్రమాలు

మెదక్, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్ల సన్నాహాలలో భాగంగా భారత ఎన్నికల సంఘం క్షేత్ర స్థాయిలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో ఓటర్ ల చైతన్యం కోసం " ఐ ఓట్ ఫర్ యు " (నేను తప్పక ఓటు వేస్తాను) అనే నినాదం తో స్థానిక చర్చిగేట్ వద్ద 5 కె రన్ ను కోలాహలంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు . జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ తో పాటు ప్రముఖ సినిమా హీరో సంపూర్ణేష్ బాబు ప్రముఖ టివి నటులు శ్రీధర్ రావు, వసుదేవరావులు పాల్గొని యువతను ఉత్సాహ పరిచారు . ఓటర్ల చైతన్యం కోసం ఎన్నికల సంఘం రాచిఇఇఖ (స్వీప్) అనే పేరుతొ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో బాగా ఈ రోజు 5 కె రన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు . అక్టోబర్ 01 ,2023 నాటికీ 18 సంవత్సరాలు దాటి స్థానికంగా నివాసముండే భారతీయ పౌరులందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు . ఎంత పనివున్న తల్లి దండ్రులు తమ పిల్ల లు 18 వయస్సు నిండితే తప్పనిసరిగా ఓటర్ నమోదు చేయించాలని అన్నారు . ఎన్నికల్లో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని విజయ వంతం చేయాలని మెదక్ జిల్లా ప్రజలను కోరారు .

ప్రతి ఓటర్ తమ సమీప బి ఎల్ ఓ వద్ద ఓటర్ జాబితాను పరిశీలించి తమ ఓటు ఉందొ , లేదో చూసుకొవాలని ఒకవేళ ఓటర్ నమోదు లేకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకొని బి ఎల్ ఓలకు అందజేయాలని అన్నా రు . వర్షం పడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించడం ప్రజలలో ప్రజాస్వా మ్య స్ఫూర్తికి నిదర్శనమని వక్తలు కొనియాడారు . ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి , జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి , యూత్ వెల్ఫేర్ అధికారి నాగరాజు , వివిధ మండలాల తహసీల్దార్లు , యువకులు , ప్రజలు, స్వచ్ఛందంగా పాల్గొన్నారు

పోలీస్‌ల దాడిలో గాయపడిన గిరిజన మహిళ ను పరామర్శించిన రెడ్ క్రాస్

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మన రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ గారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ మామిడి భీమ్ రెడ్డి ఆగస్టు 15 వ తేదీన రాత్రి డ్యూటీ లో వున్న పోలీస్ అధికారులు లక్ష్మి అనే మహిళ మీద ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్ర హింసలు పెట్టిన సంఘటన లో గాయపడిన గిరిజన మహిళ లక్ష్మి ని, కర్మ న్ ఘాట్ లో ని జీవన్ హాస్పిటల్ లో పరామర్శించారు. డాక్టర్లు లతో మాట్లాడి ఆమె ఆరోగ్యం గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఆమె కు పండ్లు, మందులు, రెడ్ క్రాస్ సామగ్రి ని అందించి మీకు అన్ని వేళ ల రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ అందుబాటులో వుంటుందని భరోసా ఇచ్చారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రెడ్ క్రాస్ వాలంటీర్లు దీక్షితులు, వెంకట్, గోపాల్ తదితరులు వెంట వెళ్లి పరామర్శించారు.

వీఆర్ఏలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఆగష్టు 19: తెలంగాణలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలనదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో వీఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం పట్ల ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని పేర్కొన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వివిధ శాఖలలో నియమించామని, వచ్చిన అవకాశాన్ని సంతోషంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం, నిరాదరణకు గురైన ప్రతి వర్గాన్ని గుర్తించి చేరదీస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఆత్మాభిమానంతో జీవించాలని 23 వేల మంది వీఆర్ఏలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని వెల్లడించారు.

గతంలో గ్రామ సేవకులు అనే అనాగరిక భాషను తొలగించి వీఆర్ఏలు అని పేరు మార్చామని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులను చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. దేశంలో ప్రభుత్వ ఉద్యోగులు అత్యధిక జీతాలు అందుకుంటున్నది తెలంగాణ రాష్ట్రంలోనేనని వెల్లడించారు.

ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుంటున్నామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణది దేశంలో అగ్రస్థానమని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నిరసన ధర్నాకు రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ మద్దతు

హైదరాబాద్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ నేవేస్);ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ 48 గంటల నిరసన ధర్నా రెండో రోజు న రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ విచ్చేసి నైతిక మద్దతు తెలియజేసి సంక్షేమ పథకాల అమల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుని తీవ్రంగా తప్పుపట్టారు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఆశ్రిత పక్షపాతం రాజకీయ కోణంలో ఎంపికల్ని ఆపాలని డిమాండ్ చేశారు. కమలదళం కదిలిందని రాబోయే రోజుల్లో కలెక్టర్ కార్యాలయాలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల ముట్టడి కొనసాగిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఇంకా ఎంతోకాలం ప్రజల్ని మోసగించలేరని వారు పేర్కొన్న. డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, దళిత బంధువు, బీసీ బందు, గృహలక్ష్మి పథకాలు , దివాలా తీసిన ఖజానాలతో అమలు సాధ్యమేనా అని అన్నారు ఎందుకు ప్రజల్ని మోసగిస్తున్నారు అని ప్రశ్నించారు.

సేవల నాణ్యత ప్రమాణాల సమీక్షపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసిన ట్రాయ్

న్యూఢిల్లీ, ఆగష్టు 19:సౌలభ్య సేవలు (క్వాలిటీ ఆఫ్ సర్వీస్ స్టాండర్డ్స్ ఫర్ యాక్సెస్ సర్వీసెస్) (వైర్‌లెస్ ఉ వైర్‌లైన్), బ్రాడ్‌బ్యాండ్ (వైర్‌లెస్ ఉ వైర్‌లైన్) సేవలకు నాణ్యతా ప్రమాణాలపై సమీక్ష అన్న అంశంపై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (టిఆర్ఎఐ- ట్రాయ్) గురువారం సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది.

టెలికమ్యూనికేషన్ సేవల వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి సేవా నాణ్యతను నిర్ధారించడాన్ని ట్రాయ్ చట్టం, 1997 తప్పనిసరి చేసింది. ఇందుకు అనుగుణంగా, టెలికాం సేవల కోసం ట్రాయ్ దిగువన పేర్కొన్న నాణ్యమైన సేవా ప్రమాణాలు (క్యూఒఎస్) నిబంధనలను నోటిఫై చేసింది.

ప్రాథమిక టెలిఫోన్ సేవ (వైర్‌లెస్), సెల్యులార్ మొబైల్ టెలిఫోన్ సేవ నిబంధనల నాణ్యతా ప్రమాణాలు, 2009 బ్రాడ్‌బ్యాండ్ సేవ నిబంధనలు 2006, వైర్‌లెస్ డేటా సేవల నిబంధనలు 2012 కోసం సేవా నాణ్యత ప్రమాణాలు. ఈ నిబంధనలను 4జి వంటి నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం ఆధారంగా ఎప్పటికప్పుడు సవరించారు.

ట్రాయ్ ముఖ్యంగా 5జి సేవలను ప్రవేశపెట్టిన తర్వాత నుంచి కాల్‌డ్రాప్స్, నెట్‌వర్క్ సంబంధ అంశాలకు సంబంధించి వినియోగదారుల నుంచి లెక్కలేనన్ని ఫిర్యాదులను అందుకుంటోంది. త్రైమాసిక క్యూఒసి పనితీరు నివేదికలపై వివరణాత్మక విశ్లేషణపై ఎల్ఎస్ఎ వంటి పెద్ద ప్రాంతంలో త్రైమాసిక పనితీరు అంచనా వ్యవధి కారణంగా, సేవలను అందించేవారు (సర్వీస్ ప్రొవైడర్లు) ఎల్ఎస్ఎ స్థాయిలో మొత్తం క్యూఒఎస్ ప్రమాణాలను నెరవేరుస్తుండగా, సగటు ప్రభావం కారణంగా, కొన్ని ప్రాంతాలలో పేలవమైన సేవల నాణ్యత అనుభవంలోకి వస్తోందని, అథారిటీ పేర్కొంది.

ఇందుకు అనుగుణంగా, క్యూఒఎస్ స్థితిగతులను సన్నిహితంగా వీక్షించేందుకు, ముసాయిదా నిబంధనలు ఎల్ఎస్ఎ స్థాయికి అదనంగా రాష్ట్ర, యుటి స్థాయిలో నెలవారీ క్యూఒఎస్ పనితీరును నివేదించాలని ప్రతిపాదించడం జరిగింది.

వాయిస్, డేటా సేవల కోసం క్యూఒఎస్ పారామితులు, ప్రమాణాలు ప్రస్తుత నిబంధనలలో సాంకేతికంగా సంశయాత్మకంగా ఉన్నాయి. 5జి క్యూఒఎస్ పనితీరును పర్యవేక్షించేందుకు ముసాయిదా నిబంధనలలో 5జి సేవలకు సంబంధించి సహేతుక పదజాలాన్ని కూడా నవీకరించారు.

దేశంలో 2జి ఉ 3 జి నెట్‌వర్క్‌లతో పోలిస్తే 4జి ఉ 5జి నెట్‌వర్క్‌లు విస్తృత కవరేజిని అందిస్తుండడంతో, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచేందుకు 4జి ఉ 5జి సేవలకు, ముఖ్యంగా కాల్‌డ్రాప్స్‌కు సంబంధించి కఠినమైన పనితీరు ప్రమాణాలను రూపొందించారు.

మంచి క్యూఒఎస్ కోసం నెట్‌వర్క్ అందుబాటు అనేది ముఖ్యమైన అవసరం. కనుక, వినియోగదారులకు అంతరాయం లేని సేవలు అందేలా చూసేందుకు సేవలు అందించే (సర్వీస్ ప్రొవైడర్) నెట్‌వర్క్ లభ్యత పనితీరును రాష్ట్ర, యుటి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రతిపాదించారు.

క్యూఒఎస్ నిబంధనా చట్రాన్ని సరళీకృతం చేసేందుకు, అన్ని వాయిస్, డేటా సేవలకు వాటి అందుబాటు మాధ్యమంతో అంటే, వైర్‌లైన్, వైర్‌లెస్ సేవలు రెండింటితో సంబంధం లేకుండా క్యూఒఎస్ ప్రమాణాలతో వ్యవహరించే ఒకే నియంత్రణను కలిగి ఉండాలని ప్రతిపాదించారు. ఇందుకు అనుగుణంగా, ప్రస్తుతం ఉన్న మూడు నిబంధనలను విలీనం చేసి ఒకటే నిబంధనగా చేయాలని ప్రతిపాదించారు.

పైన పేర్కొన్న నేపథ్యంలో, క్యూఒఎస్ సంబంధిత సహేతుక అంశాలను పరిపూర్ణ రీతిలో పరిష్కరించేందుకు, వాటాదారుల నుంచి వ్యాఖ్యలను కోరేందుకు ప్రాధికార సంస్థ సంప్రదింపుల పత్రాన్ని జారీ చేసింది. ఈ సంప్రదింపుల పత్రంపై వాటాదారుల నుంచి లిఖితపూర్వక వ్యాఖ్యలను 20 సెప్టెంబర్ 2023 నాటికి పంపాలని ఆహ్వానించింది. ఏవైనా ప్రతివ్యాఖ్యలు ఉంటే, వాటిని 05 అక్టోబర్ 2023 నాటికి సమర్పించాలని కోరింది. వ్యాఖ్యలను, ప్రతివ్యాఖ్యలను ప్రధానంగా ఎలక్ట్రానిక్ రూపంలో జీటల-ననీబ1ఏబీతీజీతి.ణనీల.తిని అన్న ఇమెయిల్ చిరునామాకు పంపవచ్చు.

సంప్రదింపుల పత్రాన్ని ట్రాయ్ వెబ్‌సైట్ లిలిలి.బీతీజీతి.ణనీల.తినిలో ఉంచడం జరిగింది. ఏదైనా స్పష్టీకరణ/ సమాచారం కోసం ట్రాయ్ సలహాదారు (క్యూఒఎస్-1) శ్రీ తేజ్‌పాల్ సింగ్ ను టెలిఫోన్ నెం. +91-11-23235516లో సంప్రదించవచ్చు.

గృహలక్ష్మి పథకం కింద నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి - జిల్లా కలెక్టర్

-అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు చేపట్టాలి

సంగారెడ్డి, ఆగస్టు 19: అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేలా ఆయా ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్లతో కలిసి తెలంగాణకు హరితహారం, స్పెజ్ కు ఆసరా పింఛన్ మంజూరి, గృహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 58, 59 తదితర అంశాల పై సంబంధిత అధికారులు, తాసిల్దార్లు ఎంపీడీవోలు, ఎంపీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు ఈనెల 22లోగా గుంతల తవ్వకం పూర్తి కావాలని, మొక్కలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో గుర్తించిన స్థలాల్లో గుంతలు తీయించి సిద్ధంగా ఉండాలని, ఎవెన్యూ ప్లాంటేషన్ గ్యాప్స్ ఫిల్లింగ్ చేయాలని, లేఅవుట్ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసరా పింఛన్దారు మరణించిన కుటుంబంలో స్పౌస్ పెన్షన్ మంజూరు కి ప్రతిపాదనలను వెంటనే అందించాలని, సంబంధిత దరఖాస్తులను రెండు రోజులలోగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి తమ పరిధిలో ఎలాంటి పెండింగ్ దరఖాస్తులు లేవని నర్టిఫై చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఈనెల 23లోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ టీమ్ లతో ప్రతిరోజు సమీక్షించాలన

నియోజకవర్గంలో రూ.13 కోట్లతో పంచాయితీ రాజ్ రోడ్లు మంజూరీ

-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): రూ.13 కోట్లతో నియోజకవర్గంలో పంచాయితీ రాజ్ రోడ్లు మంజూరీ చేసినట్లుఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు శనివారం తెలిపారు. జీవో ఆర్టీ 409 ద్వారా నియోజకవర్గంలో రు. 13 కోట్లు పంచాయితీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరీ చేసిన సీఎం కేసీఆర్ కి, సహకరించిన మంత్రి కేటీఆర్ కు, ఎర్రబెల్లి దయాకర్ రావులకు శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మేడిపల్లి మండలం పోరుమల్ల నుండి అయోధ్య వరకు రు. 3కోట్లు, కథలాపూర్ మండలం దూలూరు నుండి పోసానిపేట వరకు రు. 3 కోట్లు, కథలాపూర్ మండలం భూషన్రావుపేట నుండి ఆత్మకూరు వరకు రు. 2 కోట్లు, కథలాపూర్ మండలం చింతకుంట నుండి కథలాపూర్ వరకు రు. 2 కోట్లు, కోనరావుపేట మండలం మామిడిపల్లి నుండి చందుర్తి మండలం ఏనుగల్ వరకు రు.3 కోట్లు, రోడ్ల నిర్మానానికి నిధులు మంజూరీ చేయించిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియచేశారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో యువకులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వల్ల కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని వారన్నారు. బిజెపి బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేకతను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపైన ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన ఆహ్వానిస్తున్నామని వారన్నారు. ఎన్నికలు ఉన్నాయని వల్లెల్లో పరిచయం పెంచుకుంటున్న నాయకులు కావాలా ఎన్నికలు ఉన్నా లేకుండా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న బీసీ బిడ్డ కావాలా ఒకసారి ప్రజలు ఆలోచించ వలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు ద్వారా మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తు పైన వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ప్రతి పేదవాడిని ఆదుకోవడం జరుగుతుందని, ఈ టీఆర్ఎస్ ప్రభుత్వ వల్ల ఏ పేదవాడు కూడా బతకలేని పరిస్థితి ఉందని ఆయన గుర్తించారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బొజ్జ భారతి, చిలుక రమేష్ తుమ్ మధు, కనికరపు రాకేష్, ఎర్రం రాజు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్ పల్లపు రాజేందర్, దండుగుల తిరుపతి, నాగుల రాము గౌడ్, తోట లహరి, కురిక్యాల శ్రీనివాస్, ఆగయ్య, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్, తదితరులు ఉన్నారు,

బాధిత మహిళకు ప్రభుత్వం రూ.5లక్షల సాయమందించాలి- వీహెచ్

హైదరాబాద్, ఆగష్టు 19:బాధిత మహిళకు ప్రభుత్వం రూ.5లక్షల తక్షణ సాయమందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు డిమాండ్ చేశారు. చంపపేట్ డివిజన్ పరిధిలోని జీవన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను శనివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ? బయట ఫ్రెండ్లీ పోలీస్, లోపట లారీ పోలీసులుగా వ్యవహరిస్తున్నారని హనుమంతరావు విమర్శించారు. ఎల్బీనగర్ లో గిరిజన మహిళ వడ్డా లక్ష్మి తన ఇంటికి వెళ్లడానికి ఆటో కోసం చూస్తుండగా పోలీసులు అతి దారుణంగా కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

వెంటనే గిరిజన మహిళలపై దాడి చేసిన పోలీసులపై ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టాలని, ఆ మహిళ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు తక్షణ సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. గంట సేపట్లో పోలీసులు ఐదు లక్షలు సహాయం అందించని పక్షాన రోడ్డుపై బైఠాయిస్తానని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి నాలుగు లక్షల రూపాయలు బాధిత మహిళ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. 50 వేల రూపాయలను తాను సొంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. మహిళలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పోలీసుల అండతో పాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పడమటిపల్లి తండాకు చెందిన వి లక్ష్మి కుటుంబం గత పది సంవత్సరాలుగా మార్కెట్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ లో నివాసం ఉంటుందని, ఈనెల 30వ తేదీ తన కూతురు వివాహం కోసం ఎల్బీనగర్ లోని తన అన్న కొడుకు దగ్గర అప్పుగా మూడు లక్షల రూపాయలు తీసుకొని రాత్రి ఇంటికి వెళ్లేందుకు ఎల్బీనగర్ చౌరస్తాలో ఆటో కోసం చూస్తుండగా ఈ సంఘటన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మాధవరెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, కొత్త మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS AT SECUNDERABAD

OP NO. 306 of 2022

Between;
Seelaboyina Nagalaxmi & Another Vs. Syed Jalal & others

NOTICE

To
R1. Syed Jalal
S/o. Syed Amin,
Aged about 51 years
Occ: Driver,
R/o. H.No. 12-68,
Islampura, Machiryala
Dist. Telangana,

WHEREAS the Petitioner has filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on **24.08.2023.**

Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.

//BY ORDER//
Counsel for the Petitioners
M/S. P. SRINIVAS
M. DHANALAKSHMI
N. RAJU NAIK
K. SENHA
Advocates
H.No.6-18/1,
"SHREE" Nivas,
Sreeram Nagar Colony
Anupuram, Kapra
ECIL,
Hyderabad-500 062
Mobile: 9246365011

రోడ్డుకి మొరంతోలించిన కౌన్సిలర్ సునీతప్రసాద్

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): వైరా మున్సిపాలి టీ పరిధిలోని ఐదవవార్డ్ లో బస్టాండ్ నుంచి వెళ్లే పాత కూరగాయల మార్కెట్ రోడ్డు బురద మాయంగ మారడంతో విషయం తెలుసుకున్న వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ పీతని వెంకటేశ్వర్లుకు సమస్య గురించి జెసిబి ట్రాక్టర్ తీసుకొచ్చి మొరం తోలించారు. అనంతరం రోడ్డుపై పోసిన మొరంను పూర్తిగా చదును చేయించి ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండే విధంగా చూశారు. ఈ కార్యక్రవంలో నూకల వాసు, మాదినేని ప్రసాద్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపువ్వాడను కలిసిన తెల్లంవెంకట్రావు

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని హైద్రాబాద్ లో తన అధికారిక నివాసంలో భద్రాచలం బీఆర్ఎస్ నేత దా.తెల్లం వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రతిమను అందజేశారు.

మూడు వేల క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత.. లారీ సీజ్

సంగారెడ్డి, ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): చేర్యాల క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ హైదరాబాద్ నుండి జోగిపేట వైపు వెళ్తున్న ఒక రాజస్థాన్ కు చెందిన లారీలో పిడిఎస్ రైస్ ను పోలీసులు పట్టుకున్నారు..లారీలో తరలిస్తున్నది సంబంధిత అధికారులు నిర్ధారించడంతో లారీని సీజ్ చేశారు.. అలాగే హర్యానా కు చెందిన లారీ డ్రైవర్ మోబిన్, క్లీనర్ సాజీద్ లను అరెస్ట్ చేశారు.. లారీలో మూడు వేల క్వింటాళ్ల రైస్ ను అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులు వెల్లడించారు..నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్స్, 4 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సంగారెడ్డి డి.ఎస్.పి జె. రమేష్ కుమార్ పర్యవేక్షణలో, సంగారెడ్డి రూరల్ సీఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇంద్రకరణ్ ఎస్సై మహేశ్వర్ రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అంగన్ వాడి సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి: జిల్లా సంక్షేమ అధికారి సుమ

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): క్షేత్రస్థాయిలో అంగనవాడి సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా సంక్షేమ అధికారి సుమ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సిడిపివోలు, ఏసిడిపివోలతో మహిళాశిశు ,వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమంపై శాఖ పరంగా అందిస్తున్న సేవలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ....అంగన్ వాడి కేంద్రాలలో నమోదైన లబ్దిదారులను సరైన సమయంలో సరైన విధంగా పర్యవేక్షించాలని ప్రతిరోజు ఉదయం 9 గంటలకు అంగనవాడి టీచర్ మరియు హెల్పర్ల యొక్క హాజరు 10 గంటలకు పిల్లల యొక్క హాజరు మధ్యాహ్నం ఒంటిగంటకు ఆరోగ్యలక్ష్మి వధకం కింద పౌష్టికాహారం తీసుకునేందుకు వచ్చే గర్భిణీ బాలింతల హాజరును విధిగా పోషణ ట్రాకర్ మరియు న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతినెల 8వ తేదీ లోపు పిల్లల ఎత్తు బరువులు త్రూచి సరైన పద్ధతిలో పోర్టల్ లో నమోదు చేయాలని నమోదు చేసే క్రమంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వెంటనే పై అధికారులకు సూచించాలని లేనిపక్షంలో వారు పోషణ లోపంతో బాధపడుతున్న వారిగా గుర్తించబడతారని దీనిపై అంగనవాడి టీచర్లకు ఆ సెక్టార్ యొక్క సూపర్వైజర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషిచేసి పోషణ లోప రహిత జిల్లాగా ఖమ్మం జిల్లాని మార్చాలని తెలిపారు. అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం, పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారులను సప్లిమెంటరీ సూపర్వైజర్ ఫీడిరగ్ ప్రోగ్రాంలో చేర్చి సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు తూచా తప్పకుండా ప్రతి శుక్రవారం స్థానిక ఆసుపత్రులకు అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన చిన్నారులు ఎవరైతే అనారోగ్యంతో బాధపడుతున్నారో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి సాధారణ స్థితికి తీసుకొని రావాలని అంగనవాడి కేంద్ర పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని చేతి శుభ్రత పై లబ్దిదారులకు అవగాహన పెంచాలని తెలిపారు. సొంత అంగనవాడి కేంద్రాలలో తప్పనిసరిగా పెరటి తోట పెంపకం మరియు న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసి ఆ గ్రామ ప్రజలకు పౌష్టికార విలువలు తెలియజేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ప్రతి గ్రామానికి వీల్ చైర్స్ అందజేయడం జరిగిందని వాటి యొక్క ప్రస్తుత పరిస్థితి నివేదిక స్థానిక పంచాయతీ సెక్రెటరీ ద్వారా తీసుకొని జిల్లా కార్యాలయం పంపాలని, 23 సంవత్సరాలు లోపు గల పూర్తిస్థాయి అనాధ పిల్లల వివరాలను త్వరగా పంచాయతీ సెక్రెటరీ, అంగనవాడి టీచర్ ఆమోదంతో సిడిపిఓలు ఆధ్వర్యంలో ఆథరైజ్డ్ కాపీలు అందజేయాలని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న సూపర్వైజర్లందరూ ప్రతినిత్యం అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని హెల్పర్ల నుండి టీచర్లుగా ప్రమోషన్లు వచ్చిన వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తోడ్పడాలని తెలిపారు. ఈ సమావేశంలో సిడిపివోలు కృష్ణకుమారి, శారద శాంతి, దయామని, కొండమ్మ, కవిత, కమల ప్రియ, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు ప్లీనరీని విజయవంతం చేయాలి - రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 27న హైదరాబాదులో జరిగే మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్లీనరీని రాష్ట్ర కమిటీ కార్యవర్గం, రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గం, రాష్ట్రవ్యాప్త రైతు, యూత్, ఉద్యోగ, వ్యాపార, న్యాయవాదులు, డాక్టర్స్, తదితర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గాలు, ఆయా జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గం, అన్ని అనుబంధ సంఘాల విభాగాలు అధ్యక్షులు, కార్యవర్గాలు. నియోజకవర్గాల కోఆర్డినేటర్లు , కార్యవర్గం, అనుబంధ సంఘాల విభాగాలు కార్యవర్గాలు, రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గం, అన్నిజిల్లాల మహిళా విభాగాలు కార్యవర్గాలు, మండల మహిళా విభా గాలు కార్యవర్గాలు ,అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గం, అనుబంధ సంఘాల విభాగాలు కార్యవర్గం, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో ఉన్న మున్నూరు కాపు పెద్దలు , వివిధ సంఘాలుగా ఉన్న మున్నూరు కాపు సంఘాల విజయవ ంతం చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ పిలుప ునిచ్చారు. మంగళవారం సాయంత్రం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో వివిధ సంఘాలుగా ఉన్న మున్నూరు కాపు పెద్దలందరి సమక్షంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశం నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సంఘాల బాధ్యులందరినీ ఆహ్వానించి, ప్లీనరీ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ప్లీనరీకి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు పెద్దలందరూ హాజరై, ఒక దశ దిశ నిర్ణయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హైదరాబాదు నగరం నడిబొడ్డున పెద్ద ఎత్తున మున్నూరు కాపు గర్జన బహిరంగ సభ ఏర్పాటు విషయమై చర్చించడం జరుగుతుందని అన్నారు. కావున ఈ ప్లీనరీ అతి ముఖ్యమైన కార్యక్రమంగా భావించి, ప్రతి ఒక్క మున్నూరు కాపు సంఘ బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల పైబడి ఉండి, 24 శాతం ఓటింగ్ కలిగి బలమైన సామాజిక వర్గంగా ఉన్నమున్నూరు కాపులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం విద్యా, ఉద్యోగ ,ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేందుకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది 5వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థిని ,విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణాల కోసం ఒక ఎకరా భూమి, రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అన్నారు. సుమారు దశాబ్ద కాలంగా వివిధ రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బందు పథకంలో కూడా మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ సాధనతో పాటు త్వరలో జరగనున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా నిష్పత్తిన మున్నూరు కాపులకు సీట్లు కేటాయించాలని, తదితర అంశాలపై ఈ ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని కొండా దేవయ్య తెలిపారు.

ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం : స్పీకర్ పోచారం

కామారెడ్డి, ఆగష్టు 19::(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చారని, ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ నియోజకవర్గంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులను బాన్సువాడలోని సభాపతి నివాసంలో అందజేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ..గతంలో 10 జిల్లాలు ఉంటే 33 జిల్లాలుగా ఏర్పాటు చేసుకున్నాం. రెవెన్యూ డివిజన్లు 48 అయితే 72 కు పెంచుకున్నాం. మండలాలు 460 ఉంటే నూతనంగా ఏర్పాటు అయిన వాటితో కలిపి 610 అయ్యాయని పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో గ్రామ పంచాయతీలు 8,670 ఉండగా కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలు కలిపి 12751 ఉన్నాయి. గతంలో ఒక సెక్రటరీకి అనేక గ్రామాలు ఉండేవి.

సమర్ధవంతంగా పనిచేయలేని పరిస్థితి ఉండేదని, దానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చెక్ పెట్టిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయడంలో, గ్రామ అవసరాలను తీర్చడంలో పంచాయతీ సెక్రటరీలు సమర్ధవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఇంటింటికి హరితహారం మొక్కలను పంపిణీ చేసిన కౌన్సిలర్

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి అవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ఇంటింటికి హరితహారం లో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత ప్రసాద్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన హరితహార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు మొక్కలను ఇంటి ఆవరణలో నాటి వాటిని పెంచి పెద్ద చేయాలని కౌన్సిలర్ సునీత ప్రసాద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నివారణకు చెట్లు పెంపకం ఎంతో అవసరం అని ఆమే అన్నారు. ఈ కార్యక్రమంలో వలుపురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాసాని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 69వ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన తెలంగాణాలో పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు ం పాటుపడాలని, రానున్న ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారు. ఈ నేల 23 నుండి బస్సు యాత్ర చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రంగు శేషాచలం గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు బింగి వేంకటేశం, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, శ్యాగ ప్రశాంత్, శ్రీనివాస్, అభిషేక్, సోనూ తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థవేడుకకు హాజరైన ప్రజాప్రతినిధులు

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని కిరాణ జాగిరి మర్చెంట్ కళ్యాణ మండపం నందు సిపిఎం పార్టీ సీని యర్ నాయకులు యర్రా శ్రీకాంత్-సుకన్య దంపతుల కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ-రాం బ్రహ్మం, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మంత్రి పీఏ చిరు మామిళ్ల రవి కిరణ్, ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సెక్రటరీ మెంతుల శ్రీశైలం, నాయకులు బొమ్మిశెట్టి రమేష్, జీవీఎల్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్, మాజీ జడ్పీటీసీ

మెదక్, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): మెదక్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చంద్రకళ రవి యాదవ్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మెదక్ మండలం మాజీ జడ్పీటీసీ కిషన్ గౌడ్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సరైన గౌరవం లభిస్తుందన్నారు.

కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ యం.లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ పట్టణ, మెదక్, హవేళిఘనాపూర్ మండలాల, పార్టీ అధ్యక్షులు యం.గంగాధర్, యం. అంజ గౌడ్, సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు లింగారెడ్డి, రవీందర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.